# నవజ్యోతి

తెలుగు దినపత్రిక

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 01 సంచిక : 289 | ఎడిటర్.: మన్నే లక్ష్మణ్ | వెల:5/- | పేజీలు: 8 | ఆదివారం 09-08-2026


## ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



- దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని పిలుపు
- టీడీపీ శిక్షణా తరగతుల్లో చంద్రబాబు సూచనలు

2

## ప్రజలకు అందుబాటులోకి ఎంసీఆర్ టిమ్స్


- త్వరలో ప్రారంభానికి సన్నాహాలు
- మిగిలిన పనులు వేగంగా పూర్తి
- సూపర్ స్పెషాలిటీ సేవల లక్ష్యం




2

## ఐఐటీ విద్యార్థులకు మోదీ దిశానిర్దేశం

- స్వయంతోనే పోటీ పడాలని సూచన
- ఐఐటీ ఢిల్లీ స్నాతకోత్సవంలో ప్రధాని ప్రసంగం
- ఏఐ, పరిశోధన రంగాల్లో యువత ముందుండాలని పిలుపు



2

## నీటి హక్కుల పరిరక్షణకు పోరాటం

- ప్రభుత్వ వైఖరిపై కేటీఆర్ తీవ్ర విమర్శలు
- రైతాంగ సమస్యలు, సాగునీటిపై ఆందోళన
- తెలంగాణ ఉద్యమ తరహాలో మరో పోరాటానికి పిలుపు




2

## కేసీఆర్ అండతో

### పేద కుటుంబానికి భరోసా

- రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం అందజేత
- పిల్లల భవిష్యత్తుకు చెరో కోటి రూపాయలు
- కుటుంబ సంక్షేమానికి బీఆర్ఎస్ భరోసా

2





# జీతాల జాబితాలో 'డూప్లికేట్' కలకలం!

- ఒకే ఆధార్‌కు వేర్వేరు ఉద్యోగుల వివరాలు.. 40 కేసులపై సర్కారు దృష్టి
- దాదాపు 80 మంది రికార్డుల పరిశీలన.. తప్పిదమా? అక్రమమా? తేల్చేందుకు విచారణ

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జీతాల చెల్లింపు వ్యవస్థలో వెలుగుచూసిన ఆధార్ వివరాల పునరావృతం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఉద్యోగుల వివరాలను పరిశీలించే క్రమంలో ఒకే ఆధార్ సంఖ్య వేర్వేరు ఉద్యోగుల రికార్డులకు అనుసంధానమై ఉన్నట్లు గుర్తించడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రాథమిక పరిశీలనలో సుమారు 40 అనుమానాస్పద కేసులు, వాటికి సంబంధించిన దాదాపు 80 మంది ఉద్యోగుల రికార్డులు అధికారుల దృష్టికి వచ్చినట్లు సమాచారం.

**హైదరాబాద్, ఆగస్టు 08 (నవజ్యోతి ప్రతినిధి):**

కొన్ని రికార్డుల్లో వేర్వేరు ఉద్యోగ సంకేత సంఖ్యలకు ఒకే ఆధార్ సంఖ్య అనుసంధానం కావడం అనుమానాలకు తావిచ్చింది. వివిధ ప్రభుత్వ విభాగాలకు చెందిన ఉద్యోగుల వివరాల్లోనూ ఇలాంటి పునరావృతాలు ఉన్నట్లు అధికారులు గుర్తించినట్లు సమాచారం. అయితే ఆధార్ సంఖ్య ఒకటిగా ఉన్నంత మాత్రాన సంబంధిత వ్యక్తులు అక్రమంగా రెండు జీతాలు పొందుతున్నారని నిర్ధారించలేమని అధికారులు భావిస్తున్నారు. వివరాల నమోదు సమయంలో జరిగిన పొరపాట్లు, పాత సమాచారాన్ని సరిగా నవీకరించకపోవడం లేదా సాంకేతిక కారణాలు కూడా ఉండే అవకాశం ఉంది.అయితే ఒకవేళ ఉద్దేశపూర్వకంగా తప్పుడు వివరాలు నమోదు చేసి ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించినట్లు విచారణలో తేలితే, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. అందులో భాగంగా సంబంధిత శాఖలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సి ఉంది.

## యూపీఐ చెల్లింపులపై ఛార్జీలు లేవు

- యూపీఐ చెల్లింపులు ఎప్పటికీ పూర్తిగా ఉచితం
- ఖాతాదారులపై ఎలాంటి అదనపు భారం ఉండదు

2

యూపీఐ ద్వారా నిర్వహించే డిజిటల్ చెల్లింపులపై ఛార్జీలు వసూలు చేయనున్నారంటూ జరుగుతున్న ప్రచారంపై ఫోన్‌పే వ్యవస్థాపకుడు, సీఈఓ సమీర్ నిగమ్ స్పందించారు.




## వైద్య పరికరాల రంగంలో భారత్‌కు గ్లోబల్ లక్ష్యం




- ఇండియా మెడికల్ డివైస్ కాన్ఫరెన్స్ లో నడ్డా
- ఆవిష్కరణలు, తయారీపై విస్తృత చర్చ
- మెడ్ టెక్ రంగ బలోపేతానికి కేంద్రం కట్టుబాటు

2

## మహిళా రిజర్వేషన్లపై రాజకీయ చర్చ

- రాహుల్ వ్యాఖ్యలపై రిజిజు స్పందన
- బేషరతు మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్‌కు సూచన
- డీలిమిటేషన్ బిల్లుపై విపక్షాల సహకారం కోరిన కేంద్రం

2





## ఎస్ఐఆర్ ప్రక్రియపై బీజేపీ దృష్టి

- అర్హులైన ఓటర్ల నమోదుకు పిలుపు
- అక్రమ నమోదులపై అప్రమత్తంగా ఉండాలని సూచన
- హైదరాబాద్‌లో ఎస్ఐఆర్ వర్క్‌షాప్ నిర్వహణ

**హైదరాబాద్, ఆగస్టు 8 (నవజ్యోతి ప్రతినిధి):**

రాష్ట్రంలో ఎస్ఐఆర్ (ప్రత్యేక ఓటరు జాబితా సవరణ) రెండో విడత ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు మరింత అప్రమత్తంగా పనిచేయాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఎస్ఐఆర్ వర్క్‌షాప్‌లో ఆయన కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో బీజేపీ కార్యకర్తలు అహర్నిశలు శ్రమిస్తూ ఇంటింటికీ వెళ్లి ప్రతి అర్హుడైన ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా కృషి

మిగతా 2 లో..

## సైబరాబాద్ మోడల్‌కు హార్వర్డ్ గుర్తింపు

- కోవిడ్ సంక్షోభ నిర్వహణపై కేస్ స్టడీ
- వీసీ సజ్జనార్ నాయకత్వానికి ప్రశంసలు

5



# సైబరాబాద్ మోడల్‌కు హార్వర్డ్ గుర్తింపు

**హైదరాబాద్, ఆగస్టు 8 (నవజ్యోతి ప్రతినిధి):**

కోవిడ్–19 మహమ్మారి సమయంలో సైబరాబాద్ ప్రాంతంలో అమలు చేసిన సంక్షోభ నిర్వహణ విధానానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, హార్వర్డ్ బిజినెస్ పబ్లిషింగ్ సంయుక్తంగా "ఆపరేషనల్ ఎక్సలెన్స్ ఇన్ క్రైసిస్: ట్రాన్స్‌ఫార్మింగ్ బిజినెస్ కంటిన్యూయిటీ ఇన్ సైబరాబాద్ ఐటీ కారిడార్" పేరుతో కేస్ స్టడీని ప్రచురించాయి. ఈ అధ్యయనాన్ని ఐఎస్‌బీ ప్రొఫెసర్ విజయ సుందర్ ఎం, మాజీ సైబరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్, దితి జోషి సంయుక్తంగా రూపొందించారు. కోవిడ్ ప్రారంభ దశలోనే సైబరాబాద్ పోలీసుల సమన్వయంతో ఐటీ, ఐటీఈఎస్ రంగాలకు చెందిన సుమారు ఎనిమిది లక్షల మంది ఉద్యోగులను అత్యంత వేగంగా ఇంటి నుంచే పని చేసే విధానంలోకి మార్చిన తీరును ఈ అధ్యయనం ప్రధానంగా ప్రస్తావించింది. ఈ చర్యల వల్ల సమాచార సాంకేతికత, ఔషధ, బ్యాంకింగ్, ఆరోగ్య, తయారీ, రిటైల్, టెలికాం రంగాల కార్యకలాపాలు అంతరాయం లేకుండా కొనసాగాయని పేర్కొంది.సైబర్ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో రూపొందించిన కోవిడ్ స్పందన, వ్యాపార కొనసాగింపు విధానం కూడా కేస్ స్టడీలో ప్రత్యేక స్థానం పొందింది. అత్యవసర సేవల సిబ్బందికి ప్రయాణ అనుమతులు, పరిశ్రమల ప్రతినిధులతో సమన్వయం, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రచారం, కార్యాలయ భద్రతా చర్యల అమలు వంటి అంశాలను సమర్థంగా నిర్వహించిన విధానాన్ని వివరించింది. వ్యాపార కార్యకలాపాల కొనసాగింపుతో పాటు మానవతా కార్యక్రమాలను కూడా అధ్యయనం ప్రస్తావించింది. కోవిడ్ కంట్రోల్ రూమ్, ఆక్సిజన్ బ్యాంక్, ఆక్సిజన్ కేర్ సెంటర్ నిర్వహణ, ప్లాస్మా దాన శిబిరాలు, హైటెక్స్‌లో ఒకే రోజు నిర్వహించిన భారీ టీకా కార్యక్రమం, ఆహారం, ఔషధాలు, రక్షణ పరికరాల పంపిణీ వంటి సేవలను గుర్తు చేసింది. పోలీసులు, వైద్య సిబ్బంది, వలస కార్మికులు, బాధిత కుటుంబాలకు అందించిన సహాయాన్ని ప్రత్యేకంగా పేర్కొంది.

# కేసీఆర్ అండతో పెద్ది కుటుంబానికి భరోసా

**హైదరాబాద్, ఆగస్టు 8 (నవజ్యోతి ప్రతినిధి):**

స్వర్గీయ పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి బీఆర్‌ఎస్ పార్టీ అండగా నిలిచింది. పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు కుటుంబానికి మొత్తం రూ.2.25 కోట్ల ఆర్థిక సహాయం అందజేశారు. సుదర్శన్ రెడ్డి కుటుంబ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆయన ఇద్దరు పిల్లలకు చెరో రూ.1 కోటి చొప్పున ఆర్థిక సాయం అందించారు. వారి విద్యాభ్యాసం, భవిష్యత్తు అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ సహాయం ఉపయోగపడనుంది. అదే విధంగా సుదర్శన్ రెడ్డి తల్లి అమృతమ్మ సంక్షేమం కోసం రూ.25 లక్షలను బ్యాంకులో జమ చేసినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. పిల్లల చదువు, ఉన్నత విద్య, భవిష్యత్తు లక్ష్యాల సాధనకు అవసరమైన అన్ని విధాలా సహకారం అందిస్తామని బీఆర్‌ఎస్ నాయకత్వం స్పష్టం చేసింది. కుటుంబ సభ్యులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపింది. సుదర్శన్ రెడ్డి కుటుంబం ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితుల్లో కేసీఆర్ అందించిన సహాయం వారికి గొప్ప ఊరట నిచ్చిందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఆర్థిక సహాయంతో పాటు నైతికంగా కూడా కుటుంబానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. కుటుంబ సంక్షేమం, పిల్లల భవిష్యత్తు రక్షణే ప్రధాన లక్ష్యంగా ఈ సహాయం అందించినట్లు బీఆర్‌ఎస్ నాయకత్వం వెల్లడించింది. పార్టీ కార్యకర్తలు, నాయకులు కూడా కుటుంబానికి అవసరమైన సహకారం అందించాలని సూచించింది.చేస్తున్నారని రామచందర్ రావు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి సరైన ఓటరు జాబితా అత్యంత కీలకమని అన్నారు.

# ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**మంగళగిరి, ఆగస్టు 8 (నవజ్యోతి ప్రతినిధి):**

ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంతో పాటు ప్రత్యర్థులు చేస్తున్న దుష్ప్రచారాలను సమర్థంగా ఎదుర్కోవాలని ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో యూనిట్ ఇన్‌చార్జ్‌ల కోసం నిర్వహించిన శిక్షణా తరగతులకు హాజరైన ఆయన కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యకర్తల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకే ఈ శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చంద్రబాబు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, భావజాలాన్ని పూర్తిగా అర్థం చేసుకుని ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజలకు తెలియజేయకపోతే తప్పుడు ప్రచారాన్ని నమ్మే పరిస్థితులు ఏర్పడతాయని చంద్రబాబు అన్నారు. అందుకే ప్రత్యర్థి పార్టీలు చేస్తున్న ఆరోపణలు, కుట్రలను ఎప్పటికప్పుడు ప్రజల ముందే ఖండించాలని సూచించారు. డీఎస్సీ పరీక్షల నిర్వహణ విషయంలో కూడా తప్పుడు ప్రచారం జరిగిందని, అయితే ప్రభుత్వం వాస్తవాలను ప్రజల ముందు ఉంచి దానికి సమాధానం చెప్పగలిగిందని పేర్కొన్నారు. డీఎస్సీ నియామకాల ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని, ఎలాంటి తప్పిదాలు లేవని ప్రభుత్వం స్పష్టం చేయడంతో అనేక మంది కూడా అదే విషయాన్ని అంగీకరిస్తున్నారని చంద్రబాబు తెలిపారు. డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులే ఇప్పుడు తప్పుడు ప్రచారాలను వ్యతిరేకిస్తూ ముందుకు వస్తున్నారని అన్నారు. ప్రజల ముందు నిజాలు ఉంచితే అసత్యాలు నిలవవని వ్యాఖ్యానించారు.

# ప్రజలకు అందుబాటులోకి ఎంసీఆర్ టిమ్స్

**హైదరాబాద్, ఆగస్టు 8 (నవజ్యోతి ప్రతినిధి):**

రాష్ట్ర ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించేందుకు సిద్ధమవుతున్న డాక్టర్ మర్రి చెన్నారెడ్డి తెలంగాణ వైద్య విజ్ఞాన సంస్థ (ఎంసీఆర్ టిమ్స్) ప్రారంభానికి రంగం సిద్ధమవుతోంది. ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శనివారం ఆసుపత్రిని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆసుపత్రిని త్వరలోనే ప్రజలకు అంకితం చేయనున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషించనుందని మంత్రి పేర్కొన్నారు. ఆసుపత్రి ప్రారంభానికి ముందు అన్ని విభాగాలు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలోని ఏ, బీ, సీ బ్లాకులను సందర్శించిన ఆయన, అక్కడ ఏర్పాటు చేసిన వైద్య పరికరాలు, మౌలిక వసతులు, రోగులకు కల్పించనున్న సేవలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, నర్సులు, సిబ్బందితో మాట్లాడి అందుబాటులో ఉన్న సౌకర్యాలు, అవసరమైన ఏర్పాట్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ప్రారంభమైన మొదటి రోజు నుంచే రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరా, నీటి వసతి, పారిశుధ్యం, భద్రత, అగ్నిమాపక వ్యవస్థలు, అత్యవసర సేవలు వంటి అంశాల్లో ఎలాంటి లోపాలు ఉండకూడదని సూచించారు. ఆసుపత్రిలోని ప్రతి విభాగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండేలా మిగిలిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# యూపీఐ చెల్లింపులపై ఛార్జీలు లేవు

**న్యూఢిల్లీ, ఆగస్టు 08 (నవజ్యోతి ప్రతినిధి):**

భారతీయ వినియోగదారులకు యూపీఐ చెల్లింపులు ఎప్పటికీ పూర్తిగా ఉచితంగానే కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. ఖాతాదారులపై ఎలాంటి అదనపు భారం ఉండదని తెలిపారు.లోక్‌సభలో కొత్త పన్ను, చెల్లింపుల సవరణ బిల్లు ఆమోదం పొందిన తర్వాత యూపీఐ లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ విధించనున్నారనే చర్చలు సోషల్ మీడియాలో జోరుగా సాగాయి. దీంతో యూపీఐ వినియోగదారుల నుంచి కూడా ఛార్జీలు వసూలు చేస్తారనే సందేహాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో సమీర్ నిగమ్ సామాజిక మాధ్యమం ద్వారా స్పందిస్తూ వినియోగదారుల సందేహాలను నివృత్తి చేశారు. భారతీయ వినియోగదారులందరికీ యూపీఐ సేవలు ప్రస్తుతం ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, భవిష్యత్తులో కూడా ఉచితంగానే కొనసాగుతాయని సమీర్ నిగమ్ తెలిపారు. యూపీఐ ద్వారా లావాదేవీలు జరిపినందుకు వినియోగదారుల నుంచి ఒక్క రూపాయి కూడా వసూలు చేయబోరని స్పష్టం చేశారు. సాధారణ వినియోగదారులు చేసే యూపీఐ పిన్ లావాదేవీలు, దుకాణాల్లో సంకేతం స్కాన్ చేసి చేసే చెల్లింపులు కూడా ఉచితంగానే ఉంటాయని ఆయన ధ్రువీకరించారు. మర్చంట్ డిస్కౌంట్ రేట్ అంశంపై జరుగుతున్న చర్చలు ప్రధానంగా వ్యాపారులకు సంబంధించినవేనని పేమెంట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కూడా స్పష్టం చేసింది. డిజిటల్ చెల్లింపుల మౌలిక సదుపాయాల నిర్వహణకు సంబంధించిన అంశాలు వ్యాపారుల పరిధిలో ఉంటాయని, సాధారణ వినియోగదారులు, కిరాణా వ్యాపారులకు యూపీఐ సేవలు ఎప్పటిలాగే ఉచితంగా కొనసాగుతాయని పేమెంట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా తెలిపింది.

# వైద్య పరికరాల రంగంలో భారత్ కు గ్లోబల్ లక్ష్యం

**న్యూఢిల్లీ, ఆగస్టు 8 (నవజ్యోతి ప్రతినిధి):**

దేశాన్ని నాణ్యమైన వైద్య పరికరాల తయారీలో ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డా తెలిపారు. న్యూఢిల్లీలో నిర్వహించిన ఇండియా మెడికల్ డివైస్ కాన్ఫరెన్స్–2026లో భాగంగా నిర్వహించిన ముఖ్య కార్య నిర్వాహక అధికారుల రౌండ్ టేబుల్ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ప్రముఖ పరిశ్రమల ప్రతినిధులు, కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సమావేశంలో వైద్య పరికరాల రంగ అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలపై సమగ్రంగా చర్చించినట్లు నడ్డా తెలిపారు. ఆవిష్కరణలు, నియంత్రణ ప్రమాణాలు, దేశీయ తయారీ సామర్థ్యాల పెంపు, సరఫరా వ్యవస్థల బలోపేతం, మార్కెట్ విస్తరణ, ఎగుమతుల ప్రోత్సాహం వంటి అంశాలు ప్రధాన చర్చాంశాలుగా నిలిచాయని పేర్కొన్నారు. దేశీయ పరిశ్రమలకు మరింత అనుకూల వాతావరణం కల్పించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. వైద్య పరికరాల రంగం ఆరోగ్య సేవల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని నడ్డా అన్నారు. నాణ్యమైన పరికరాలను సరసమైన ధరలకు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు అంతర్జాతీయ మార్కెట్లలో భారత ఉత్పత్తులకు ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. పరిశోధన, సాంకేతికత, నైపుణ్యాభివృద్ధికి కూడా ప్రాధాన్యం ఇస్తున్నట్లు వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో మెడ్ టెక్ రంగానికి కొత్త అవకాశాలు ఏర్పడుతున్నాయని నడ్డా పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా దేశీయ తయారీని ప్రోత్సహిస్తూ దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దీనివల్ల దేశ ఆర్థికాభివృద్ధితో పాటు ఆరోగ్య రంగంలో స్వయం సమృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. పరిశ్రమలు, ప్రభుత్వం కలిసి పనిచేస్తేనే ప్రపంచ స్థాయి మెడ్ టెక్ వ్యవస్థను నిర్మించగలమని నడ్డా అభిప్రాయపడ్డారు. పరిశ్రమల సూచనలను పరిగణనలోకి తీసుకుంటూ విధానాలను మరింత సమర్థవంతంగా రూపొందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పరిశోధన, పెట్టుబడులు, ఎగుమతుల పెంపు ద్వారా భారత్ ను ప్రపంచ వైద్య పరికరాల కేంద్రంగా మార్చే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. సమావేశంలో పాల్గొన్న పరిశ్రమల ప్రతినిధులు కూడా వైద్య పరికరాల రంగానికి ఉన్న అవకాశాలపై తమ అభిప్రాయాలు వెల్లడించారు. ప్రపంచ మార్కెట్లలో భారత ఉత్పత్తుల పోటీతత్వాన్ని పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేశారు. మెడ్ టెక్ రంగంలో ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందిస్తూ, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వారు స్వాగతించారు.

# మహిళా రిజర్వేషన్లపై రాజకీయ చర్చ

**న్యూఢిల్లీ, ఆగస్టు 8 (నవజ్యోతి ప్రతినిధి):**

మహిళల స్వేచ్ఛ, సాధికారత అంశాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు జాతీయ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. 'ఆస్క్ మీ ఎనీథింగ్' కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్ గాంధీ, మహిళలు తమ అభిప్రాయాలను ఎలాంటి భయాందోళనలు లేకుండా వ్యక్తపరచగలిగే వాతావరణం సమాజంలో ఉండాలని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు స్పందిస్తూ మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ బేషరతుగా మద్దతు ఇవ్వాలని కోరారు. మహిళల్లో అపారమైన శక్తి, ప్రతిభ ఉన్నప్పటికీ అవి పూర్తిస్థాయిలో వెలుగులోకి రావడం లేదని రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు. కుటుంబం, సమాజం, ఉద్యోగ రంగాల్లో మహిళలకు స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కుటుంబ సభ్యులు అంగీకరించని అంశాలపైనా మహిళలు తమ అభిప్రాయాన్ని ధైర్యంగా చెప్పగలగాలని పేర్కొన్నారు. మహిళలకు మరింత స్వేచ్ఛ లభించినప్పుడే దేశ అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని తెలిపారు. రాహుల్ వ్యాఖ్యలను స్వాగతించిన కిరణ్ రిజిజు, మహిళల విషయంలో కాంగ్రెస్ వైఖరిలో మార్పు కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. మహిళా సాధికారతపై రాహుల్ వ్యక్తం చేసిన అభిప్రాయాలకు అనుగుణంగా కాంగ్రెస్ ఇప్పుడు మహిళా రిజర్వేషన్ బిల్లుకు పూర్తి మద్దతు ఇవ్వాలని సూచించారు. మహిళల రాజకీయ ప్రాతినిధ్యాన్ని పెంచేందుకు ఈ బిల్లు కీలకమని అన్నారు. 2023లో పార్లమెంట్ ఆమోదించిన మహిళా రిజర్వేషన్ చట్టం ప్రకారం లోక్‌సభతో పాటు రాష్ట్ర అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం స్థానాలు కేటాయించే అవకాశం ఉంది. అయితే ఈ చట్టం అమలుకు ముందు నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ పూర్తి కావాల్సి ఉంది. అందుకే డీలిమిటేషన్‌కు సంబంధించిన చట్టపరమైన ప్రక్రియలను వేగవంతం చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీతో ఇటీవల కిరణ్ రిజిజు ఫోన్‌లో మాట్లాడినట్లు సమాచారం. మహిళా రిజర్వేషన్ల అమలును త్వరితగతిన చేపట్టాలంటే డీలిమిటేషన్‌కు సంబంధించిన బిల్లుకు రాజకీయ ఏకాభిప్రాయం అవసరమని చర్చించినట్లు తెలుస్తోంది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం విపక్షాల సహకారం కోరుతోంది. మహిళా రిజర్వేషన్ల అమలు ఆలస్యం అయితే మహిళల్లో అసంతృప్తి పెరిగే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. డీలిమిటేషన్ ప్రక్రియ, సంబంధిత రాజ్యాంగ సవరణలపై ప్రభుత్వం, విపక్షాల మధ్య చర్చలు కొనసాగుతున్న నేపథ్యంలో మహిళా రిజర్వేషన్ బిల్లుపై రాజకీయ వేడి మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ఐఐటీ విద్యార్థులకు మోదీ దిశానిర్దేశం

**న్యూఢిల్లీ, ఆగస్టు 8 (నవజ్యోతి ప్రతినిధి):**

భారతీయ సాంకేతిక విద్యా సంస్థ (ఐఐటీ) ఢిల్లీ 57వ స్నాతకోత్సవ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మూడు వేల మందికిపైగా విద్యార్థులు హాజరుకాగా, వారిలో 587 మంది పీహెచ్‌డీ పరిశోధకులు ఉన్నారు. విద్యార్థులకు డిగ్రీ పట్టాలను ప్రదానం చేసిన ప్రధాని, వారి భవిష్యత్తు ప్రయాణానికి శుభాకాంక్షలు తెలిపారు. సోనిపట్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన 'పరం ప్రాగ్యా' అత్యాధునిక కృత్రిమ మేధ సూపర్ కంప్యూటింగ్ కేంద్రాన్ని మోదీ ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా అధునాతన కంప్యూటింగ్, కృత్రిమ మేధ, పరిశోధన రంగాలకు మరింత బలం చేకూరుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో సాంకేతిక రంగంలో భారత్ మరింత కీలక పాత్ర పోషించేందుకు ఇలాంటి వసతులు దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాని, ఐఐటీలో విద్యాభ్యాసం ద్వారా సంక్లిష్ట సమస్యలను పరిష్కరించే సామర్థ్యం వారికి లభించిందన్నారు. డిగ్రీతో పాటు విలువైన అనుభవం, ఆలోచనా శక్తి, నాయకత్వ లక్షణాలు కూడా సంపాదించారని చెప్పారు. దేశాభివృద్ధిలో యువత కీలక భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాబోయే 20 నుంచి 30 సంవత్సరాల్లో ప్రపంచం పూర్తిగా మారిపోతుందని, సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతోందని మోదీ పేర్కొన్నారు. కృత్రిమ మేధ, సెమీకండక్టర్లు, అంతరిక్ష సాంకేతికత, డ్రోన్లు, క్వాంటం కంప్యూటింగ్, డేటా కేంద్రాలు, విద్యుత్ వాహనాలు, శక్తి నిల్వ వ్యవస్థలు వంటి రంగాల్లో అపార అవకాశాలు ఉన్నాయని వివరించారు. కొత్త విషయాలను నేర్చుకునే వారే భవిష్యత్తులో విజేతలుగా నిలుస్తారని అన్నారు. విశ్వవిద్యాలయ జీవితం మరియు వాస్తవ జీవితాన్ని పోల్చుతూ, విద్యా సంస్థల్లో సిలబస్ ఉంటుందని, కానీ జీవితంలో ఎదురయ్యే సవాళ్లకు ముందస్తు పాఠ్యాంశాలు ఉండవని చెప్పారు. కుతూహలం, సృజనాత్మకత, సమస్యలను అవకాశాలుగా మార్చే ధైర్యం యువతలో ఉండాలని సూచించారు. పరిశోధన, ఆవిష్కరణల ద్వారా దేశ పురోగతికి తోడ్పడాలని కోరారు. ఇతరులతో పోల్చుకోవడం కంటే తమతో తామే పోటీ పడాలని విద్యార్థులకు ప్రధాని సూచించారు. జీతాలు, ఉద్యోగాలు, కంపెనీలు, గుర్తింపుల విషయంలో సామాజిక మాధ్యమాల ప్రభావానికి లోనుకావద్దన్నారు. జీవితం ఒక పోటీ పట్టిక కాదని, వ్యక్తిగత అభివృద్ధి, నిరంతర అధ్యయనం, దేశ ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు సాగాలని యువతకు పిలుపునిచ్చారు.

# నీటి హక్కుల పరిరక్షణకు పోరాటం

**హైదరాబాద్, ఆగస్టు 8 (నవజ్యోతి ప్రతినిధి):**

రాష్ట్ర ప్రయోజనాలు, ముఖ్యంగా తెలంగాణ నీటి హక్కుల విషయంలో బీఆర్‌ఎస్ ఎప్పుడూ రాజీ పడదని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడిన ఆయన రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణ ప్రజల ప్రయోజనాలను కాపాడాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, ముఖ్యంగా సాగునీరు, విద్యుత్, రైతాంగ సమస్యల విషయంలో ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత అధికార పార్టీపై ఉందన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను పక్కనబెట్టి రాజకీయాలకే పరిమితమవుతున్న ప్రభుత్వ తీరును ప్రజలు గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహించిన యాగాలపై జరుగుతున్న విమర్శలను ప్రస్తావిస్తూ, దేశంలో కేసీఆర్ చేసినన్ని యాగాలు మరెవరూ చేసి ఉండరని కేటీఆర్ అన్నారు. యాగాలు, పూజలు అనేవి వ్యక్తిగత విశ్వాసానికి సంబంధించిన అంశాలని, వాటిని రాజకీయ విమర్శల కోసం ఉపయోగించడం తగదన్నారు. దైవబలం కావాలంటే ముందుగా మానవ ప్రయత్నం ఉండాలని, ప్రజల కోసం పనిచేసే సంకల్పంతో పాటు ఆధ్యాత్మిక విశ్వాసాలు కూడా సమాజంలో భాగమేనని పేర్కొన్నారు. యాగాలు నిర్వహించినందుకు విమర్శించడం కాకుండా, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వాలు దృష్టి పెట్టాలని సూచించారు.కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలకు పాల్పడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. బీఆర్‌ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు దేవాలయాలను సందర్శించడం, పూజలు చేయడాన్ని కూడా రాజకీయ అంశంగా మార్చి విమర్శించడం దురదృష్టకరమన్నారు. ప్రజల విశ్వాసాలను గౌరవించాల్సిన బాధ్యత రాజకీయ నాయకులపై ఉందని, మతపరమైన కార్యక్రమాలను కూడా రాజకీయ కోణంలో చూడడం సమంజసం కాదన్నారు. ప్రజా సమస్యలను పక్కనబెట్టి ఇలాంటి అంశాలపై రాజకీయ విమర్శలు చేయడం కాంగ్రెస్ నాయకుల అసహనాన్ని సూచిస్తోందని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. వ్యవసాయం, సాగునీరు, రైతాంగ సమస్యలపై ముఖ్యమంత్రికి సరైన అవగాహన లేదని ఆరోపించారు. పాలమూరు ప్రాంతానికి చెందిన వ్యక్తినని చెప్పుకునే ముఖ్యమంత్రి, అదే ప్రాంతానికి సాగునీరు అందించే విషయంలో విఫలమయ్యారని అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఆశించిన స్థాయిలో పనిచేయడం లేదని విమర్శించారు. సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, రైతులకు నీటి అందుబాటు, పంటల రక్షణ వంటి అంశాల్లో స్పష్టమైన కార్యాచరణ కనిపించడం లేదని అన్నారు. రాష్ట్ర నీటి హక్కుల విషయంలో ప్రభుత్వ నిర్లక్ష్యమే అత్యంత ఆందోళన కలిగించే అంశమని కేటీఆర్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు ద్వారా నీటిని తరలిస్తుంటే తెలంగాణ ప్రభుత్వం ఏమి చేస్తోందని ప్రశ్నించారు. గోదావరి నదీ నిర్వహణ బోర్డు సమావేశాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఏమిటో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు కేటాయించిన నీటి వాటాను రక్షించేందుకు ప్రభుత్వం చురుకుగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియపై బీజేపీ దృష్టి

**మొదటిపేజీ తరువాయి**

చేస్తున్నారని రామచందర్ రావు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి సరైన ఓటరు జాబితా అత్యంత కీలకమని అన్నారు. తమ ఓటు బ్యాంకును కాపాడుకునేందుకు బీఆర్‌ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు ఎస్ఐఆర్ ప్రక్రియలో అక్రమ వ్యక్తులకు వెనుకద్వార మార్గం కల్పించేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలో కార్యకర్తలు అత్యంత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని సూచించారు. ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ల జారీ అనేక అనుమానాలకు తావిస్తోందని రామచందర్ రావు పేర్కొన్నారు. అక్రమ వ్యక్తులకు చట్టబద్ధత కల్పించే ప్రయత్నంగా ఇది కనిపిస్తోందని ఆరోపించారు. ఈ అంశంపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఓటరును నమోదు చేయడంతో పాటు, అనుమానాస్పదమైన లేదా అనర్హమైన నమోదులను క్షుణ్ణంగా పరిశీలించాలని కార్యకర్తలకు సూచించారు. ఓటరు జాబితా స్వచ్ఛతను కాపాడేందుకు మరింత వేగంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు కిషన్ రెడ్డి, రఘునందన్ రావు, గోడం నగేశ్‌తో పాటు బీజేపీ తెలంగాణకు చెందిన పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతానికి పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని నాయకులు సూచించారు.

# పీఏసీఎస్ చైర్మన్లుగా చిందల శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతి భీంరెడ్డి



- షబ్బీర్ అలీని కలిసి కృతజ్ఞతలు.. నూతన చైర్మన్లకు సన్మానం..

**కామారెడ్డి, ఆగస్టు 8 (నవజ్యోతి ప్రతినిధి):**

కామారెడ్డి మండలం పీఏసీఎస్ (సొసైటీ) చైర్మన్‌గా చిందల శ్రీనివాస్‌రెడ్డి, భిక్నూర్ మండలం తిప్పాపూర్ పీఏసీఎస్ చైర్మన్‌గా తిరుపతి భీంరెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని మర్యాదపూర్వకంగా కలిసి, కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం చైర్మన్లుగా అవకాశం కల్పించినందుకు నూతన చైర్మన్లను నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్, కామారెడ్డి మండల అధ్యక్షుడు రాజగౌడ్, భిక్నూర్ మండల అధ్యక్షుడు నరేందర్, తిప్పాపూర్ సర్పంచ్ లింగారెడ్డి, వరలక్ష్మి, కనకవ్వ, సుభాకర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రమేష్, కొమురయ్య, యాదగిరి, మాసయ్య, మధుసూదన్, వినయ్, కోటయ్య, బాలరాజు, రాజు, రాజేష్, సీతారాం నాయక్, రమేష్ నాయక్, వెంకటేశ్వర్, సాయిలు, లింగం, కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.6 లక్షల పరిహారం.. చివరకు పురుగుల మందు

- ప్రమాదం తర్వాత మొదలైన ఒత్తిళ్లు.. బస్వాపూర్‌లో దంపతుల ఆత్మహత్యాయత్నం

**బిక్కనూర్, ఆగస్టు 8 (నవజ్యోతి ప్రతినిధి):**

ఓ రోడ్డు ప్రమాదం.. ఓ కుటుంబంలో విషాదం.. ఆ తర్వాత పరిహారం చెల్లించాలన్న ఒత్తిడి.. చివరకు ఓ దంపతులు ఆత్మహత్యకు యత్నించే పరిస్థితి. బిక్కనూర్ మండలం బస్వాపూర్‌లో శనివారం చోటుచేసుకున్న ఘటన పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది. ప్రమాదానికి సంబంధించిన పరిహారం వివాదం ఎంత దూరం వెళ్లిందనేదానికి ఈ ఘటన అద్దం పడుతోంది. జూన్ 25న బస్వాపూర్ సమీపంలో ఆటో, కంటైనర్ ఢీకొన్న ప్రమాదంలో రమేశ్ గౌడ్ మృతి చెందగా, ఆటో నడుపుతున్న కుర్మిండ్ల శ్రీనివాస్ గౌడ్ గాయపడ్డాడు. ప్రమాదం తర్వాత మృతుడి కుటుంబానికి రూ.6 లక్షలు పరిహారంగా చెల్లించాలని గ్రామ పెద్దల సమక్షంలో నిర్ణయించినట్లు సమాచారం. దీనికి సంబంధించి బాండ్



పేపర్‌పై ఒప్పందం చేసుకున్నట్లు తెలిసింది. మొదటగా రూ.లక్ష చెల్లించిన శ్రీనివాస్ గౌడ్ మిగిలిన రూ.5 లక్షలను రెండు వాయిదాల్లో చెల్లించేందుకు అంగీకరించినట్లు సమాచారం. అయితే గడువు వచ్చినా మొత్తం చెల్లించే స్థోమత లేకపోవడంతో మరికొంత సమయం కోరినట్లు తెలిసింది. ఇక్కడి నుంచే వివాదం ముదిరినట్లు తెలుస్తోంది.

**ఒత్తిడి పెరిగిందా?**

మిగిలిన డబ్బులు చెల్లించాలంటూ తనపై ఒత్తిడి, వేధింపులు పెరిగాయని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో కాసాల సత్యాగౌడ్ తనను వేధిస్తున్నారని పేర్కొంటూ శ్రీనివాస్ రాసినట్లు చెబుతున్న సూసైడ్ నోట్ పోలీసుల చేతికి చిక్కింది. తన మృతికి సత్యాగౌడ్ కారణమని, తన పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని అందులో రాసినట్లు సమాచారం. అయితే ఈ ఆరోపణలు, పరిహారం ఒప్పందం, వేధింపుల అంశాలపై పోలీసుల దర్యాప్తులో పూర్తి వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

**భార్యాభర్తలు ఆస్పత్రిలో**

శనివారం ఇంట్లో శ్రీనివాస్, శ్రీలత ఎలుకల మందు సేవించడాన్ని కుటుంబ సభ్యులు గుర్తించి కామారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో ఇద్దరినీ నిజామాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అధిక మోతాదులో మందు తీసుకోవడంతో శ్రీనివాస్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు, శ్రీలత ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉన్నట్లు బంధువులు తెలిపారు.

# సొంత నిధులతో రోడ్డు నిర్మించిన మాజీ కౌన్సిలర్ లావణ్య శశిధర్ రెడ్డి

**ప్రారంభించిన కాట శ్రీనివాస్ గౌడ్ దంపతులు**

**పటాన్‌చెరు, ఆగస్టు 8 (నవజ్యోతి ప్రతినిధి):**

బీరంగూడ డివిజన్ పరిధిలోని ఎస్.ఎల్.ఎన్. హోమ్స్ నుంచి నల్లూరి హైట్స్ అపార్ట్‌మెంట్స్ వరకు మాజీ కౌన్సిలర్ లావణ్య శశిధర్ రెడ్డి సొంత నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్ గౌడ్, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాట దంపతులు మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు వ్యక్తిగతంగా ముందుకు వచ్చి సీసీ రోడ్డు నిర్మించడం అభినందనీయమన్నారు. ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు. రోడ్డు నిర్మాణంతో ఎస్.ఎల్.ఎన్. హోమ్స్, నల్లూరి హైట్స్ పరిసర ప్రాంతాల ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తొలగి, ప్రయాణ సౌకర్యం మెరుగుపడుతుందని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల విషయంలో రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. సొంత




నిధులతో రోడ్డు నిర్మాణానికి ముందుకొచ్చిన మాజీ కౌన్సిలర్ లావణ్య శశిధర్ రెడ్డిని ఈ సందర్భంగా కాట దంపతులు అభినందించారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఫోన్ పోయిందా.. కంగారు వద్దు.. సీఈఐఆర్‌తో తిరిగి పొందొచ్చు

- కామారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు 5,275 ఫోన్ల రికవరీ.. రూ.8.44 కోట్ల విలువైన మొబైళ్లను బాధితులకు అప్పగింత..

**కామారెడ్డి, ఆగస్టు 8 (నవజ్యోతి ప్రతినిధి):**

మొబైల్ ఫోన్ పోయినా, చోరీకి గురైనా ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వాటిని ట్రాక్ చేసి తిరిగి అందజేస్తున్నామని జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర తెలిపారు. మొబైల్‌లో బ్యాంకింగ్ వివరాలు, వ్యక్తిగత ఫొటోలు, ఇతర కీలక సమాచారం ఉండటంతో ఫోన్ పోయిన వెంటనే అప్రమత్తం కావాలని సూచించారు. సీఈఐఆర్ అందుబాటులోకి వచ్చినప్పటి నుంచి కామారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు 5,275 మొబైల్ ఫోన్లను ట్రాక్ చేసి, సుమారు రూ.8.44 కోట్ల విలువైన ఫోన్లను బాధితులకు అప్పగించినట్లు ఎస్పీ వెల్లడించారు. ఈ ఏడాది ఇప్పటివరకు



రూ.1.59 కోట్ల విలువైన 994 ఫోన్లను పోలీసులు రికవరీ చేశారు. ఇటీవల చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో 20 రోజుల్లోనే రూ.32 లక్షల విలువైన 200 ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. గత ఏడాది రూ.3 కోట్ల విలువైన 1,834 మొబైళ్లను రికవరీ చేసి బాధితులకు అందజేశారు.

**ప్రత్యేక బృందంతో రికవరీ**

ఇన్‌స్పెక్టర్ సంపత్ పర్యవేక్షణలో ఆర్ఎస్ఐ బాలరాజు, ఐదుగురు కానిస్టేబుళ్లతో ప్రత్యేక సాంకేతిక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ బృందం సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రతి నెల సగటున 150కి పైగా మొబైళ్లను రికవరీ చేస్తోందని అభినందించారు.

**పోయిన వెంటనే ఏం చేయాలి?**

ఫోన్ పోయిన వెంటనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు సిమ్ కార్డును బ్లాక్ చేయాలని ఎస్పీ సూచించారు. అనంతరం సీఈఐఆర్ పోర్టల్‌లో ఫోన్ ఐఎంఈఐ నంబర్‌ను బ్లాక్ చేయాలి. పోయిన ఫోన్ ద్వారా సైబర్ మోసాలు జరిగే అవకాశం ఉన్నందున అనుమానాస్పద కాల్స్, లింకులకు స్పందించవద్దని హెచ్చరించారు. రికవరీ అయిన ఫోన్లను పొందేందుకు బాధితులు సంబంధిత ధ్రువపత్రాలతో జిల్లా పోలీసు కార్యాలయంలో ఆర్ఎస్ఐ బాలరాజు (8712686114)ను సంప్రదించాలని పోలీసులు సూచించారు.

# సనాతన సంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత...

- పురాతన శ్రీ అనంతపద్మనాభస్వామి ఆలయంలో ఘనంగా అన్న సమర్పణ.

**ఉమ్మడి రంగారెడ్డి/ శంకర్ పల్లి, ఆగస్టు 08, (నవజ్యోతి ప్రతినిధి శివారెడ్డి)**

: శంకర్ పల్లి మండలంలోని మహాలింగాపురం–లింగయ్యగూడెం పరిధిలో ఉన్న పురాతన శ్రీశ్రీశ్రీ అనంతపద్మనాభస్వామి ఆలయంలో నిర్వహించిన అన్న సమర్పణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ధార్మిక విభాగం రంగారెడ్డి జిల్లా గ్రామీణ సంయుక్త కన్వీనర్ ఆర్ . సతీష్ కుమార్ నరేష్ కుమార్ ) పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదానం, అన్న సమర్పణ మన సనాతన సంప్రదాయంలో ఎంతో విశిష్టమైనవని అన్నారు. భోజనాన్ని నేలపై లేదా కింద కూర్చొని తినడం మన పూర్వీకులు పాటించిన ఆరోగ్యకరమైన సంప్రదాయాల్లో ఒకటని, దీనివల్ల శరీరానికి అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. మన పూర్వీకులు ఆచరించిన



ప్రతి సంప్రదాయం వెనుక ఒక శాస్త్రీయమైన, ఆరోగ్యకరమైన ఆలోచన దాగి ఉందని పేర్కొన్నారు. 'నిత్యకల్యాణం పచ్చతోరణం' అనే సంప్రదాయానికి అనుగుణంగా ఆలయ ప్రాంగణాన్ని మామిడి ఆకుల తోరణాలతో అలంకరించాలని సూచించిన సతీష్ కుమార్ , స్వయంగా మామిడి ఆకుల తోరణాలను కట్టి ఆలయాన్ని అలంకరించారు. ఆలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలు మాత్రమే కాకుండా మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయని అన్నారు. భావితరాలకు సనాతన ధర్మం, సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల గొప్పతనాన్ని తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా చిన్నారులకు చిన్ననాటి నుంచే మన సంప్రదాయాలపై అవగాహన కల్పించాలని సూచించారు. చిన్నారులకు బొట్టు పెట్టుకోవడం, పెద్దలను గౌరవించడం, ఆలయాలను సందర్శించడం, మన ఆచార సంప్రదాయాలను పాటించడం వంటి విషయాలను వివరించారు. ఆధునిక జీవన విధానంలో మార్పులు వచ్చినప్పటికీ మన మూలాలను, సంస్కృతిని మరచిపోకుండా భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని పేర్కొన్నారు. ఆలయాల అభివృద్ధి, పరిశుభ్రత, ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందించడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని ఆయన కోరారు. భక్తులు, గ్రామస్తులు ఐక్యంగా ఆలయ కార్యక్రమాల్లో పాల్గొని ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహాలింగాపురం భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, ఎన్ . నరసింహారెడ్డి, ఆలయ పూజారి నర్సింలు, శివ ఫౌండేషన్ సభ్యులు సి. నరసింహారెడ్డి, మహిళా భక్తులు, ఆలయ భక్తులు, గ్రామస్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**టీడబ్ల్యూ జేఎఫ్ పటాన్ చెరు డివిజన్ ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి**



**పటాన్చెరు,ఆగష్టు 08(నవజ్యోతి ప్రతినిధి):**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పటాన్ చెరు డివిజన్ ఉపాధ్యక్షుడిగా నవభూమి పత్రిక విలేకరి నరసింహారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శనివారం బొల్లారం డివిజన్ బీజేపీ పట్టణ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు టీ. రవీందర్‌రెడ్డి, రాఘవేంద్రరెడ్డి, శ్రీకాంత్‌చారి నరసింహారెడ్డిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యలపై కూడా నిరంతరం స్పందించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు సూచించారు. టీడబ్ల్యూజేఎఫ్‌లో బాధ్యతలు చేపట్టిన నరసింహారెడ్డి రానున్న రోజుల్లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులతో పాటు స్థానికులు రామచంద్రారెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వచ్చేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి

**శేరిలింగంపల్లి, ఆగస్టు 08 (నవ జ్యోతి బ్యూరో చీఫ్ టి రాజగోపాల్) :**




శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రాంతంలోని వివిధ ప్రాంతాలలో గత కొన్ని ఏళ్లుగా నివసిస్తున్న నిరుపేదలకు గూడు లేకపోవడంతో, రెండు దశాబ్దాలకు పైగా అందే ఇళ్లలోనే నివాసం ఉంటు వారి బాధలు చూస్తూ వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి సంగీత విజ్ఞప్తి చేశారు..ఎంతోమంది డబుల్ బెడ్ రూమ్ లకు దరఖాస్తు పెట్టుకున్నప్పటికీ ఇందులో కొందరికి మాత్రమే రాగా, మిగిలిన వారు వందల సంఖ్యలో ఉన్నారని ఆమె తెలిపారు. వీరందరినీ రంగారెడ్డి జిల్లా కార్యాలయానికి తీసుకెళ్లి ఒక మెమోరాండం ఇప్పించి, వీరికి డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశామని ఆమె పేర్కొన్నారు. గతంలో కూడా ఈ విషయంలో కలెక్టర్లు మారిన ఇంతవరకు గతి అతి లేదని ఆమె అన్నారు.ఈ విషయాన్ని ప్రస్తావించి అందరికీ గృహాలను వచ్చేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని సంగీత పేర్కొన్నారు. "పోరాటం ద్వారా పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప" అన్న విధంగా ఎన్నో పోరాటలతో ముందు కొనసాగుతున్న సంగీత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు నాతోటి వచ్చే నిరుపేదలందరూ నాకు అండగా ఉంటారని ఆమె మీడియా ప్రతినిధులతో పేర్కొన్నారు.

# శక్తి సామర్థ్యవంతమైన వెలుగులపై పరిశోధనకు నవీన్ కు డాక్టరేట్ ...

**ఉమ్మడి రంగారెడ్డి/ మొయినాబాద్, ఆగస్టు 08 (నవజ్యోతి ప్రతినిధి శివారెడ్డి)**



: శక్తి పొదుపుతో కూడిన ఆధునిక వెలుగు సాంకేతికతల అభివృద్ధికి దోహదపడే అరుదైన భూ మూలకాల ఆధారిత కాంతి ఉద్గార పదార్థాలపై విశేష పరిశోధన చేసిన చైతన్య విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్రం, ఎలక్ట్రానిక్స్ విభాగం సహాయ ఆచార్యుడు ఎ. నవీన్ కు డాక్టరేట్ లభించింది. ఆంధ్రప్రదేశ్‌లోని కోనేరు లక్ష్మయ్య విద్యా సంస్థకు చెందిన విశ్వవిద్యాలయం నుంచి భౌతిక శాస్త్రంలో తత్వశాస్త్రంలో డాక్టర్ పట్టాను ఆయన అందుకున్నారు. విశ్వవిద్యాలయం నిర్దేశించిన విద్యా ప్రమాణాలు, పరిశోధనా నిబంధనలను విజయవంతంగా పూర్తి చేసిన అనంతరం ఎ. నవీన్ కు ఈ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఎ. నవీన్ సమర్పించిన పరిశోధన అరుదైన భూ మూలకాలతో క్రియాశీలం చేసిన లిథియం–జింక్ ఫాస్ఫేట్ పదార్థాల కాంతి ఉద్గార లక్షణాలు, వాటిని ఆధునిక వెలుగు వినియోగాల్లో ఉపయోగించే అవకాశాలపై కొనసాగింది. ఈ పరిశోధనలో డైస్ప్రోసియం, సమారియం, యూరోపియం వంటి మూలకాలతో క్రియాశీలం చేసిన కాంతి ఉద్గార పదార్థాల లక్షణాలను ఆయన విస్తృతంగా అధ్యయనం చేశారు. ఈ పరిశోధనను కోనేరు లక్ష్మయ్య విద్యా సంస్థకు చెందిన భౌతిక శాస్త్ర విభాగం సహాయ ఆచార్యుడు డాక్టర్ ఎం. వెంకటేశ్వర్లు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నానో సాంకేతిక విభాగం సహాయ ఆచార్యుడు డాక్టర్ జి. గిరిధర్ మార్గదర్శకత్వంలో నిర్వహించారు. ఎ. నవీన్ పరిశోధన ప్రధానంగా తక్కువ విద్యుత్ వినియోగంతో మెరుగైన వెలుగును అందించే ఆధునిక విద్యుత్ దీపాల తయారీకి అవసరమైన కాంతి ఉద్గార పదార్థాల అభివృద్ధి, వాటి కాంతి లక్షణాలు, భవిష్యత్తులో తెల్లని కాంతిని అందించే విద్యుత్ దీపాల తయారీలో వాటి వినియోగ అవకాశాలపై కేంద్రీకృతమైంది. ప్రస్తుతం విద్యుత్ పొదుపుతో కూడిన వెలుగు సాంకేతికతలకు పెరుగుతున్న ప్రాధాన్యత నేపథ్యంలో ఈ పరిశోధనకు విశేష ప్రాధాన్యత ఉందని పేర్కొన్నారు. భవిష్యత్తులో తక్కువ విద్యుత్‌తో ఎక్కువ వెలుగును అందించే ఆధునిక దీపాల అభివృద్ధికి ఈ పరిశోధన ఉపయోగపడే అవకాశం ఉందని తెలిపారు. తన పరిశోధన విజయవంతం కావడానికి సహకరించిన పరిశోధనా మార్గదర్శకులు, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, సహచరులు, కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులకు డాక్టర్ ఎ. నవీన్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తన పరిశోధనా ప్రయాణంలో అందించిన నిరంతర ప్రోత్సాహం, సహకారం తనకు ఎంతో తోడ్పడిందని ఆయన పేర్కొన్నారు. ఎ. నవీన్ సాధించిన ఈ విద్యా విజయాన్ని చైతన్య విశ్వవిద్యాలయ వ్యవస్థాపకుడు, కులపతి డాక్టర్ సి.హెచ్.వి. పురుషోత్తం రెడ్డి, సంచాలకులు, ప్రధాన పరిపాలనా అధికారి డాక్టర్ సి.హెచ్. సాత్విక రెడ్డి, ఉపకులపతి ఆచార్య జి. శంకర్ లింగం, కులసచివులు ఎం. రవీందర్‌తో పాటు పలువురు అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు. డాక్టర్ ఎ. నవీన్ భవిష్యత్తులో మరిన్ని పరిశోధనలు చేపట్టి శాస్త్ర, సాంకేతిక రంగాల అభివృద్ధికి మరింతగా తోడ్పడాలని వారు ఆకాంక్షించారు.

# కులగణన సర్వే బకాయిలు వెంటనే చెల్లించాలి

## జెడ్పీ సీఈఓకు పిఆర్టియుటిఎస్ జిన్నారం మండల శాఖ వినతి




**పటాన్చెరు(జిన్నారం),ఆగస్టు 8(నవజ్యోతి ప్రతినిధి):**

గత సంవత్సరం నిర్వహించిన కులగణన సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రావాల్సిన పారితోషికం బకాయిలను వెంటనే చెల్లించాలని కోరుతూ పిఆర్టియుటిఎస్ జిన్నారం మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సీఈఓ జానకీ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. పిఆర్టియుటీఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మాణయ్య ఆదేశాల మేరకు, జిన్నారం మండల ప్రధాన కార్యదర్శి పవన్ రాజ్ శనివారం జిల్లా పరిషత్ సీఈఓ జానకీ రెడ్డిని కలిసి ఉపాధ్యాయుల సమస్యలను వివరించారు. కులగణన సర్వేలో శ్రమించిన ఉపాధ్యాయులకు ఇప్పటివరకు పారితోషికం అందలేదని, ఎంపీడీఓ కార్యాలయం జిహెచ్ఎంసిలో విలీనం కావడంతో ఏర్పడిన సాంకేతిక సమస్యల కారణంగా చెల్లింపులు నిలిచిపోయాయని తెలిపారు. సర్వేలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులందరికీ రావాల్సిన బకాయిలను వీలైనంత త్వరగా వారి ఖాతాల్లో జమ చేయాలని పవన్ రాజ్ కోరారు. దీనిపై సీఈఓ జానకీ రెడ్డి సానుకూలంగా స్పందించి, సమస్యను త్వరలో పరిష్కరించి ఉపాధ్యాయులకు బకాయిలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం సంగారెడ్డి జిల్లా జడ్పీ సీఈఓ జానకీ రెడ్డి జన్మదినం సందర్భంగా జిన్నారం మండల శాఖ తరపున ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# స్ఫూర్తి జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్

## పట్టుదలతోనే ఉజ్వల భవిష్యత్తు - ఏసీపీ శంకర్ రెడ్డి




**మేడ్చల్, ఆగష్టు 08(నవజ్యోతి ప్రతినిధి)**

జీవితంలో పట్టుదల, క్రమశిక్షణ ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని మేడ్చల్ జోన్ ఏసీపీ సి.హెచ్. శంకర్ రెడ్డి పేర్కొన్నారు. మేడ్చల్ పట్టణంలోని శ్రీ గార్డెన్‌లో శనివారం జరిగిన 'స్ఫూర్తి జూనియర్ కళాశాల' ఫ్రెషర్స్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ రెండేళ్లు కష్టపడి చదివితే విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును సొంతం చేసుకోవచ్చని, తల్లిదండ్రులు, గురువుల సూచనలతో లక్ష్య సాధన దిశగా అడుగులు వేయాలని సూచించారు. సామాజికవేత్త మంజులాదేవి గౌరవ అతిథిగా పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ. భానుచందర్ గౌడ్, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధితులకు సీఎంఆర్ ఎఫ్ కొండంత అభయం

- బాధిత కుటుంబానికి రూ.4 లక్షల ఎల్ ఓసీ అందజేత
- పేదల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యత
- ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తం: పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**కూకట్ పల్లి, ఆగస్టు 8, (నవజ్యోతి ప్రతినిధి):**

ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపదలో ఉన్న నిరుపేదలకు కొండంత అభయాన్ని ఇస్తుందని పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ వారి ఆరోగ్య భద్రతకు అండగా నిలుస్తోందన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పాపిరెడ్డి కాలనీకి చెందిన జయలక్ష్మి కి అత్యవసర వైద్య చికిత్స కోసం మంజూరైన రూ.4 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ పత్రాన్ని మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌తో కలిసి బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... అనారోగ్యంతో ఆర్థిక స్తోమత లేక ఆసుపత్రుల్లో చికిత్స పొందే అభాగ్యులకు సీఎం సహాయ నిధి ఎంతో ఊరటనిస్తుందన్నారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం పేదల పక్షపాతిగా వ్యవహరిస్తూ ప్రజాక్షేమమే ధ్యేయంగా సేవలు అందిస్తోందని తెలిపారు. నిరంతరం సేవలు అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఈ నిధి ఆపన్న హస్తంలా మారుతోందన్నారు.కష్టకాలంలో స్పందించి రూ.4 లక్షల ఆర్థిక సహాయం అందేలా కృషి చేసిన పీఏసీ చైర్మన్ గాంధీకి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంత్రిప్రగడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



**వేములపల్లి, ఆగష్టు 08 (నవజ్యోతి ప్రతినిధి)**

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యవసాయ రైతు మృతి చెందిన సంఘటన మండలంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం వేములపల్లి గ్రామానికి చెందిన చెరుకు సత్యనారాయణ వ్యక్తిగత పనుల నిమిత్తం వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా శెట్టిపాలెం అడ్డరోడ్డు వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన సత్యనారాయణను మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుడి భార్య పారిజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఖాళీ స్థలమా..కెమికల్ డంపింగ్ జోన్‌నా?

- జీడిమెట్లలో వ్యర్థాల దందా..పర్యవేక్షణ గల్లంతు!
- కెమికల్ వ్యర్థాల కుప్పలు..పీసీబీ తనిఖీలు ఎక్కడ?
- కెమికల్ వ్యర్థాల బాగోతం..ఎస్వీ కో-ఆపరేటివ్ నుంచి పీసీబీకి సమాచారం ఉందా?





**కుత్బుల్లాపూర్, ఆగస్టు 8: (నవజ్యోతి ప్రతినిధి)**

జీడిమెట్ల పారిశ్రామిక వాడలో ఖాళీ స్థలాలు, నాళాలు కెమికల్ వ్యర్థాల డంపింగ్‌యార్డులుగా మారుతున్నాయా? పరిశ్రమల నుంచి వెలువడుతున్న వివిధ రకాల వ్యర్థాలను ఖాళీ ప్రదేశాల్లో, నాళాల్లో పారబోస్తున్నారన్న ఆరోపణలు స్థానికుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. వ్యర్థాల నిర్వహణపై పర్యవేక్షణ కొరవడటంతోనే ఇలాంటి పరిస్థితి ఏర్పడుతోందని వారు అంటున్నారు.

### సబ్‌స్టేషన్ పక్కనే వ్యర్థాల డంప్

ఎస్వీ కో-ఆపరేటివ్ పరిధిలోని ఠాగూర్ కెమికల్ కంపెనీ సమీపంలో, విద్యుత్ సబ్‌స్టేషన్ పక్కన కెమికల్ వ్యర్థాలు కనిపించడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఇక్కడికి ఈ వ్యర్థాలు ఎక్కడి నుంచి వచ్చాయి? ఎవరు తీసుకొచ్చి పడేశారు? వాటి స్వభావం ఏమిటి? వాటిని తొలగించేందుకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అన్న ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి.

### పిసిబి అధికారుల పర్యవేక్షణ ఎక్కడ?

పారిశ్రామిక ప్రాంతాల్లో ఖాళీ స్థలాలను వ్యర్థాల పారబోతకు వినియోగిస్తున్నారన్న ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉందని స్థానికులు చెబుతున్నారు. ఎస్వీ కో-ఆపరేటివ్ పరిధిలో ఇలాంటి ప్రాంతాలపై క్రమం తప్పకుండా నిఘా ఉందా? నిబంధనలకు విరుద్ధంగా వ్యర్థాలు పారబోస్తున్న వారిపై చర్యలు తీసుకున్నారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### పీసీబీ తనిఖీలు..కాగితాలకే పరిమితమా?

కాలుష్య నియంత్రణ మండలి అధికారులు పారిశ్రామిక ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారా? నిర్వహిస్తే ఇలాంటి వ్యర్థాల పారబోత వారి దృష్టికి ఎందుకు రాలేదన్న సందేహాలు స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వాస్తవ పరిస్థితులను గుర్తించాలని వారు కోరుతున్నారు.

### ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది?

కెమికల్ వ్యర్థాల స్వభావం తెలియకుండానే వాటిని బహిరంగ ప్రదేశాల్లో పారబోస్తే పర్యావరణంతో పాటు ప్రజల భద్రతకు కూడా ముప్పు ఏర్పడే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదకర స్వభావం కలిగిన వ్యర్థాలైతే అగ్ని ప్రమాదం, విషవాయువుల విడుదల వంటి ఘటనలు చోటుచేసుకుంటే బాధ్యత ఎవరిది? అని వారు ప్రశ్నిస్తున్నారు.

### వ్యర్థాల మూలంపై విచారణ జరపాలి

సబ్‌స్టేషన్ సమీపంలో కనిపిస్తున్న వ్యర్థాలు ఏ పరిశ్రమకు సంబంధించినవి? వాటిని ఎవరు అక్కడికి తరలించారు? నిబంధనలకు అనుగుణంగా వాటిని నిల్వ చేసి తరలిస్తున్నారా? అన్న అంశాలపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అవసరమైతే వ్యర్థాల నమూనాలను సేకరించి వాటి స్వభావాన్ని నిర్ధారించాలని కోరుతున్నారు.

### ఇప్పటికైనా క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టాలి

జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలోని ఖాళీ స్థలాలు, నాళాలు, పరిశ్రమల పరిసర ప్రాంతాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. ఎస్వీ కో-ఆపరేటివ్ అధికారులు, పీసీబీ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని పరిశీలించి, నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఇప్పటికే పడేసిన వ్యర్థాలను నిబంధనల ప్రకారం సురక్షితంగా తొలగించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయులకు వెంటనే వేతన సవరణ ప్రకటించాలి

- పెండింగ్ లో ఉన్న కరువు భత్యాలు, బకాయి బిల్లులను తక్షణమే చెల్లించాలి.
- తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునందన్ రెడ్డి డిమాండ్.




**ఉమ్మడి రంగారెడ్డి/ శంకర్ పల్లి, ఆగస్టు 08, (నవజ్యోతి ప్రతినిధి శివారెడ్డి) :**

తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు రెండో వేతన సవరణ సంఘాన్ని వెంటనే ప్రకటించి, పెండింగ్‌లో ఉన్న కరువు భత్యాలను విడుదల చేయాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. రఘునందన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య 15వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శంకర్ పల్లిలో శనివారం సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ఒక చారిత్రక అవసరంగా తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య ఏర్పడిందని తెలిపారు. ఉపాధ్యాయుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా సంఘం నిరంతరం పని చేస్తోందన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు గత మూడు సంవత్సరాలుగా వేతన సవరణ కోసం ఎదురుచూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రస్తుతం ఆరు కరువు భత్యాలు పెండింగ్‌లో ఉన్నాయని, దీంతో ప్రతి ఉద్యోగి నెలకు సుమారు రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం ఎంతమాత్రం సమంజసం కాదన్నారు. ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీ మేరకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి, నూతన పెన్షన్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఇకనైనా చొరవ చూపాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వేతన సవరణ సంఘం నివేదికను వెంటనే బహిర్గతం చేసి అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న కరువు భత్యాలు, వివిధ బకాయి బిల్లులను తక్షణమే చెల్లించాలని రఘునందన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యలను పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై వారి నమ్మకాన్ని మరింత పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి మునీర్ పాషా, జిల్లా ఉపాధ్యక్షులు కె. నారాయణ, జిల్లా కార్యదర్శి ఎ. సుదర్శన్, రాష్ట్ర కార్యదర్శి చి. మొగులయ్య, శంకర్ పల్లి తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య అధ్యక్షుడు డి. అంజయ్య, ప్రధాన కార్యదర్శి వి. శ్రీనివాస్ చారి, కొందుర్గు ప్రధాన కార్యదర్శి బి. దేవేందర్ రెడ్డి, చేవెళ్ల ప్రధాన కార్యదర్శి ఎం. శివానందం, ఉపాధ్యక్షులు బి. మోహన్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శులు ఎం. వెంకటేశ్వర్‌రావు, జగదీశ్వర్, బాబు నాయక్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు, సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐఎఫ్‌హెచ్‌ఈలో లైంగిక వేధింపుల నిరోధంపై అవగాహన...

- విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి చట్టపరమైన హక్కులు, బాధ్యతలపై అవగాహన.

**ఉమ్మడి రంగారెడ్డి/ ఆగస్టు 08, (నవజ్యోతి ప్రతినిధి శివారెడ్డి) :**

రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మండలం దొంతన్ పల్లిలోని ఐసీఎఫ్ఏఐ ఉన్నత విద్యా సంస్థలో మహిళా అభివృద్ధి కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలోని సహస్ సంస్థ సహకారంతో పాటు క్లబ్ ఐనా, క్లబ్ కన్వర్జెన్స్, క్లబ్ నజరియా సంస్థల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యా సంస్థలు, కార్యాలయాల్లో లైంగిక వేధింపులను నివారించడం, ప్రతి ఒక్కరికీ సురక్షితమైన, గౌరవప్రదమైన, సమానత్వంతో కూడిన వాతావరణాన్ని కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంస్థలోని వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. క్యాంపస్‌లో ప్రతి ఒక్కరూ తమ హక్కులు, బాధ్యతలను తెలుసుకోవడంతో పాటు ఇతరులను గౌరవిస్తూ వ్యవహరించాల్సిన అవసరాన్ని కార్యక్రమంలో వివరించారు. లైంగిక వేధింపుల నివారణకు చట్టాలు ఉన్నప్పటికీ వాటిపై ప్రతి ఒక్కరికీ పూర్తి స్థాయి అవగాహన ఉండటం అత్యంత అవసరమని ప్రధాన వక్త అసియా షెర్వానీ తెలిపారు. విద్యా సంస్థలు, కార్యాలయాలు మహిళలు, పురుషులు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ గౌరవంగా, భద్రతతో పనిచేసే, చదువుకునే ప్రదేశాలుగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత గౌరవాన్ని కాపాడటం, పరస్పర మర్యాదతో వ్యవహరించడం, ఇతరుల వ్యక్తిగత హద్దులను గౌరవించడం వంటి అంశాలపై విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. లైంగిక వేధింపుల పట్ల ఎలాంటి నిర్లక్ష్యాన్ని ప్రదర్శించకుండా సమస్య ఎదురైనప్పుడు సరైన మార్గంలో ఫిర్యాదు చేయాలని సూచించారు. చట్ట సలహాదారు సూర్యకీర్తి డి. లైంగిక వేధింపులకు సంబంధించిన చట్టపరమైన అంశాలను వివరించారు. బాధితులకు ఉన్న హక్కులు, ప్రతి వ్యక్తి నిర్వహించాల్సిన బాధ్యతలు, ఫిర్యాదులను ఎలా నమోదు చేయాలి, ఫిర్యాదుల పరిష్కారానికి అందుబాటులో ఉన్న విధానాలు తదితర అంశాలను సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు. విద్యా సంస్థల్లో చదువుకునే విద్యార్థులు, పనిచేసే వారు తమకు ఎదురయ్యే సమస్యలను దాచిపెట్టకుండా తగిన సమయంలో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఫిర్యాదు చేసే వ్యక్తి గౌరవం, గోప్యతను కాపాడాల్సిన అవసరాన్ని కూడా



# హైదరాబాద్ లో ఇందిరమ్మ ఇళ్లకు భారీ స్పందన..

## దరఖాస్తుకు మరో 2 రోజులే గడువు!

**హైదరాబాద్ ఆగస్టు 8 (నవజ్యోతి బ్యూరో చీఫ్ టి రాజగోపాల్)**

సొంతిల్లు లేని నిరుపేదలకు తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న 'ఇందిరమ్మ ఇళ్లు' పథకానికి హైదరాబాద్ పరిధిలో విశేష స్పందన లభిస్తోంది. నగర పరిధిలోని మొత్తం 16 నియోజకవర్గాల్లో మంజూరైన 7,340 ఇళ్లకు గానూ, ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 35,125 దరఖాస్తులు వచ్చాయి. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 10వ తేదీతో గడువు ముగియనుంది. చివరి రెండు రోజులు మాత్రమే సమయం ఉండటంతో దరఖాస్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

### ఈ నెల 20 నుంచి లాటరీ ప్రక్రియ:

అర్హులైన లబ్ధిదారులను పూర్తి పారదర్శకంగా ఎంపిక చేయడం కోసం ఈ నెల 20వ తేదీ నుంచి లాటరీ నిర్వహించాలని హౌసింగ్ బోర్డు నిర్ణయించింది. కాగా, ఇందిరమ్మ ఇళ్ల టవర్ల నిర్మాణ పనులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను కూడా అధికారులు ఇప్పటికే ప్రారంభించారు. ఇళ్లు లేని వారు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.



# పోతురాజు.. తెలంగాణ సంస్కృతికి ప్రతిరూపం..

## భక్తిని చాటాలి.. భయాన్ని కాదు



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగలో పోతురాజుకు ప్రత్యేక స్థానం ఉంది. అమ్మవారి వెంట నడుస్తూ, వీరత్వాన్ని ప్రతిబింబించే పోతురాజు రూపం తరతరాలుగా ప్రజల భక్తిభావంతో ముడిపడి ఉంది. ఒకప్పుడు పోతురాజు వేషధారణ, నృత్యం, విన్యాసాలను చూస్తే పెద్దల్లో భక్తి భావం ఉప్పొంగేది. చిన్నారులు సైతం ఆసక్తిగా వేడుకలను తిలకించేవారు. కానీ కాలం మారుతున్న కొద్దీ కొన్ని చోట్ల పోతురాజు ప్రదర్శనల తీరు కూడా మారుతోంది. భక్తి, వీరత్వం ప్రతిబింబించాల్సిన చోట భయపెట్టే వేషధారణలు, మితిమీరిన విన్యాసాలు కనిపించడం ఆందోళన కలిగిస్తోంది. అమ్మవారి జాతరను కుటుంబ సమేతంగా వీక్షించేందుకు వచ్చే చిన్నారులు కొన్ని ప్రదర్శనలను చూసి భయపడే పరిస్థితి ఏర్పడుతోంది. పండుగను చూడటానికి వచ్చిన కుటుంబాలకు ఇలాంటి దృశ్యాలు అసౌకర్యంగా మారుతున్నాయి.

**భక్తికి బదులు భయం ఎందుకు?**

పోతురాజు సంప్రదాయం వెనుక ఉన్న ఉద్దేశం భయాన్ని కలిగించడం కాదు. అమ్మవారి శక్తికి ప్రతీకగా, వీరత్వానికి ప్రతిరూపంగా పోతురాజును కొలుస్తారు. అలాంటి పవిత్ర సంప్రదాయాన్ని కేవలం వినోదం కోసం మితిమీరిన ప్రదర్శనలుగా మార్చడం ఎంతవరకు సమంజసం?మరోవైపు కొన్ని వేడుకల్లో మద్యం వంటి వ్యసనాల ప్రభావం కనిపించడం కూడా ఆందోళన కలిగించే అంశమే. భక్తి కార్యక్రమాల్లో సంయమనం, నియమ నిష్ఠలు పాటించాల్సిన అవసరం ఉంది. పండుగ పేరుతో సంప్రదాయానికి విరుద్ధమైన చర్యలకు తావిస్తే దాని అసలు స్ఫూర్తి దెబ్బతింటుంది.

ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో ప్రచారం పొందాలనే ఆరాటం కూడా కొన్ని సందర్భాల్లో సంప్రదాయ ప్రదర్శనల స్వరూపాన్ని మార్చేస్తోంది. ఎక్కువ మంది దృష్టిని ఆకర్షించాలనే ఉద్దేశంతో మితిమీరిన విన్యాసాలు చేయడం, భయపెట్టే రూపాలను ప్రదర్శించడం సంప్రదాయ పరిరక్షణకు ఏమాత్రం ఉపయోగపడదు.

**సంప్రదాయానికి గౌరవం ఎక్కడ?**

బోనాల పండుగకు వచ్చే ప్రతి ఒక్కరూ వినోదం కోసం మాత్రమే రారు. అమ్మవారిని దర్శించుకోవడానికి, మొక్కులు చెల్లించుకోవడానికి కుటుంబాలతో కలిసి వస్తారు. అందులో చిన్నారులూ ఉంటారు. వారికి మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవం, భక్తి భావం కలిగించేలా వేడుకలు ఉండాలి. పండుగలో కనిపించే ప్రతి దృశ్యం భావితరాలపై ప్రభావం చూపుతుంది. అందుకే పోతురాజు ప్రదర్శనల్లో భక్తి, వీరత్వం, సంప్రదాయ విలువలు ప్రతిబింబించాలి. భయపెట్టే వేషధారణలు, మితిమీరిన విన్యాసాలు, అసభ్యకరమైన ప్రదర్శనలకు చోటు ఉండకూడదు. మారుతున్న కాలానికి అనుగుణంగా వేడుకల్లో కొత్తదనం రావచ్చు. కానీ ఆ కొత్తదనం సంప్రదాయానికి భంగం కలిగించేలా ఉండకూడదు. పోతురాజు రూపం కనిపించినప్పుడు అమ్మవారి జాతర, తెలంగాణ సంస్కృతి, మన సంప్రదాయ వైభవం గుర్తుకు రావాలి. భయానక దృశ్యాలు కాదు.

**మార్పు రావాల్సిన సమయం**

ఇప్పటికైనా నిర్వాహకులు, పోతురాజు కళాకారులు, భక్తులు ఈ విషయంపై ఆలోచించాలి. పిల్లలు భయపడకుండా, కుటుంబాలు ఇబ్బంది పడకుండా, ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పాల్గొనేలా బోనాల వేడుకలు సాగాలి. సంప్రదాయం అంటే కాలంతో పాటు మారిపోవడం కాదు.. కాలం మారినా దాని అసలు స్ఫూర్తిని కాపాడటం. పోతురాజు సంప్రదాయంలో ఉన్న భక్తి, వీరత్వం భావితరాలకు అందాలి. సామాజిక మాధ్యమాల్లో కనిపించాలనే ఆరాటంలో మన సంస్కృతికి ఉన్న అసలైన రూపం కనుమరుగుకాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది. పోతురాజును చూసినప్పుడు భక్తి కలగాలి.. భయం కాదు. అదే బోనాల పండుగకు, తెలంగాణ సంప్రదాయానికి మనం ఇచ్చే నిజమైన గౌరవం.

**వ్యాసకర్త : మద్దెల సురేందర్**
**విశ్వహిందూ పరిషత్ జిల్లా సహాయ కార్యదర్శి, రిపోర్టర్ – చేవెళ్ల,**
**9866826124**

# జనసేనతో సహా ఏ పార్టీతోనూ పొత్తు ఉండదు: బీజేపీ స్పష్టీకరణ

- **క్రిష్టాపూర్ వీకర్ సెక్షన్ కాలనీలో ప్రభుత్వ స్థలం కబ్జా - స్థానికుల ఆవేదన**

**మేడ్చల్, ఆగష్టు 08( నవజ్యోతి ప్రతినిధి )**



మేడ్చల్ 298 డివిజన్ పరిధిలోని క్రిష్టాపూర్ వీకర్ సెక్షన్ కాలనీలో ప్రభుత్వ స్థలం కబ్జాకు గురవుతోందని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో ఉన్న భారీ భారీ బండరాలని, ఎటువంటి అనుమతులు లేకుండానే ఒక వ్యక్తి తన సొంత స్థలంగా క్లెయిమ్ చేస్తున్నాడని ఆరోపిస్తున్నారు. 59 GO కింద రిజిస్ట్రేషన్ చేసుకున్నానని చెబుతూ, ఆ వ్యక్తి గత కొన్ని ఏళ్లుగా కాలనీలోని ప్రజలకి నాకు ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేసిందని నేను ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని సదరు వ్యక్తి ప్రశ్నించిన వారిపై దురుసుగా ప్రవర్తిస్తున్నడు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా బండరాయిని పగలగొట్టి స్థలాన్ని తన ఆధీనంలోకి తీసుకునే ప్రయత్నం చేస్తున్నాడని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయంపై ఫిర్యాదు చేసినా, అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక MRO కి, ఆఫీసు సిబ్బందికి సమాచారం అందించినా సరైన స్పందన లేదని వారు వాపోతున్నారు. ప్రభుత్వ స్థలాలను కాపాడాల్సిన అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు న్నారని, ఇక్కడ ఆలయం నిర్మాణం జరుగుతున్న నేపథ్యంలో, కబ్జాదారుల చర్యలను అడ్డుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వెంటనే స్పందించి, ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇటువంటి అక్రమాలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు

# ఎన్ హెచ్ -44 పై నిరంతర నిఘా పటిష్టం చేయాలి

- **తూప్రాన్ టోల్ ప్లాజా కమాండ్ కంట్రోల్ రూమ్ తనిఖీ చేసిన : ఐజి చంద్రశేఖర్ రెడ్డి**

**తూప్రాన్, 08 ఆగష్టు ( నవజ్యోతి ప్రతినిధ నవీన్ ) :**



44వ జాతీయ రహదారిపై నిఘాను మరింత పటిష్ఠం చేయాలని మల్టీ జోన్ -1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి అధికారులను ఆదేశించారు, శనివారం తూప్రాన్ టోల్గేట్ వద్ద ఉన్న కమాండ్ కంట్రోల్ రూమ్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా సీసీ కెమెరాలు నిఘా, అడ్వాన్సుడ్ ట్రాఫిక్ మేనేజ్మెంట్ సిస్టం పనితీరును పరిశీలించారు, జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు, జాతీయ రహదారిపై అతివేగం, రాంగ్ రూట్, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం, ట్రాఫిక్ ఉల్లంఘన అల్లుడు సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి సంబంధిత పోలీస్ అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, వాహన వేగాన్ని గుర్తించే VASD రాడర్ హెచ్చరిక బోర్డు సూచికలు, రహదారిపై రాత్రి వేళల్లో రోడ్లపై వాహనాలు నిలిపితే వాటిని గుర్తించి చర్యలు తీసుకోలని అప్పుడే ట్రాఫిక్ నియంత్రణ ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు, తనిఖీలలో మెదక్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్, ఎస్సై గంగరాజు, టోల్ ప్లాజా అథారిటీ, టోల్ ప్లాజా మేనేజర్ యాకుబ్, టోల్ ప్లాజా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో నేడు ఆషాఢ బోనాల సంబరాలు.. పలు రూట్లలో ట్రాఫిక్ డైవర్షన్లు..

**హైదరాబాద్ ఆగస్టు 8 (నవజ్యోతి బ్యూరో చీఫ్ టి రాజగోపాల్)**



నగరంలో ఆదివారం ఆషాఢ మాస బోనాల పండుగ అత్యంత వైభవంగా జరగనుంది. ఈ వేడుకల నేపథ్యంలో నగర వ్యాప్తంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ముఖ్యంగా లాల్ దర్వాజా బోనాలు, దర్బార్ మైసమ్మ బోనాలు, కార్వాన్ దర్బార్ మైసమ్మ, అంబర్‌పేట్ మహంకాళి ఆలయం, అలాగే చిలకలగూడ శ్రీకట్ట మైసమ్మ–పోచమ్మ ఆలయాల పరిసర ప్రాంతాల్లో ఈ ఆంక్షలు అమలులో ఉంటాయి. రేపు ఉదయం నుంచే ఈ నియంత్రణలు మొదలై, ఎల్లుండి ఫలారం బండి ఊరేగింపు కార్యక్రమం ముగిసే వరకు ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు. ఈ రెండు రోజుల పాటు వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని కోరారు. అలాగే, ఆలయాలకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం అధికారులు ప్రత్యేక పార్కింగ్ స్థలాలను (పార్కింగ్ జోన్స్) ఏర్పాటు చేశారు. ప్రజలు, భక్తులు ట్రాఫిక్ పోలీసులకు సహకరించి వేడుకలను విజయవంతం చేయాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# పోలీస్ స్టేషన్ భవన నిర్మాణానికి కృషి...

- **ప్రజలకు వేగణవంతమైన పారదర్శక సేవలు అందించాలి...**
- **మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ లో మల్టీ జోన్ ఐజి తనిఖీలు....**
- **సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగిస్తూ నాణ్యమైన పోలీసింగ్ అందించాలి...**
- **రికార్డులు, దర్యాప్తు ప్రమాణాలు, కేసుల పురోగతి, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై సమీక్ష: మల్టీ జోన్–I ఐజీ చంద్రశేఖర్ రెడ్డి....**

**మనోహరాబాద్, 08 ఆగష్టు ( నవజ్యోతి ప్రతినిధి నవీన్ ) :**



మెదక్ జిల్లా లో మల్టీ జోన్–I ఐజీ చంద్రశేఖర్ రెడ్డి,శనివారం మనోహరాబాద్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి సమగ్రంగా తనిఖీ చేశారు. ముందుగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన ఐజీ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్లోని రికార్డులు, కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసులు, సిబ్బంది పనితీరు, సాంకేతిక వనరుల వినియోగాన్ని పరిశీలించారు. ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, నాణ్యమైన పోలీసు సేవలు అందించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించాలని ఐజీ సూచించారు. సీసీటీఎన్ఎస్–2.0, ఈ–సాక్ష్య, టీఎస్–కాప్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్ పోర్టల్, సీడీఆర్, బాడీ వోర్న్ కెమెరాలు, డ్రోన్ టెక్నాలజీ వంటి వ్యవస్థలపై సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని తెలిపారు. ప్రతి ఫిర్యాదును వెంటనే నమోదు చేసి, ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. డయల్–112 కాల్స్‌కు తక్షణ స్పందన, విజిబుల్ పోలీసింగ్, బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. అనంతరం సిబ్బందితో సమావేశమైన ఐజీ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హోంగార్డు తజ్జుద్దీన్ తన ఇద్దరు కుమార్తెలను ఎంబీబీఎస్ చదివిస్తున్న విషయాన్ని తెలుసుకున్న ఐజీ, విధులు నిర్వహిస్తూ పిల్లలకు ఉన్నత విద్య అందించడం అభినందనీయమని ప్రశంసించారు. కష్టపడి పనిచేస్తూ పిల్లల ఉన్నత విద్యకు ప్రోత్సాహం అందించడం ఇతరులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది ఐకమత్యంతో పనిచేస్తూ ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకాన్ని మరింత పెంచేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఐజీ చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐలు వెంకట రాజా గౌడ్,సందీప్ రెడ్డి, ఎస్ఐ సుభాష్ గౌడ్ పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అల్వాల్ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు -ఎమ్మెల్యే



**అల్వాల్/ఆగస్టు 08, (నవజ్యోతి ప్రతినిధి):**

ఓల్డ్ అల్వాల్ లోని విబిఆర్ గార్డెన్‌లో నిర్వహించిన అల్వాల్ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఆర్యవైశ్య సంఘం కార్యవర్గ సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాం క్షలు తెలియజేస్తూ సంఘం అభివృద్ధికి మరియు ఆర్యవైశ్య సమాజ సంక్షేమానికి వారు మరింత సమర్థవంతంగా సేవలం దించాలని ఆకాంక్షించారు.నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా అమర శ్రీనివాస్ గుప్తా,ప్రధాన కార్యదర్శిగా గోలి వేణుగోపాల్ గుప్తా,ఆర్గనైజింగ్ సెక్రటరీగా గుమ్మడి వెల్లి శ్రీనివాసులు గుప్తా కోశాధి కారిగా తోడుపునూరి రవి గుప్తా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో అల్వాల్ మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్,డోలి రమేష్,రాము యాదవ్,తోట నరేందర్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి, శరణగిరి,సురేష్,అతిక్ పాషా, శిల్ప, వర్ష, హరిత, రేవంత్ రెడ్డి,తిరు మల్, పెంటారెడ్డి, సత్యనారాయణ, సతీష్, ఆర్య వైశ్య సంఘం, ప్రతినిధులు, కాలనీవా సులు, తదితరులు పాల్గొన్నారు.

# మెగా డీఎస్సీ పై సీబీఐ దర్యాప్తు చేయాలి..చల్లా సునీల్

## విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి.

**పులివెందుల న్యూస్ ఆగస్టు 8 నవజ్యోతి ప్రతినిధి :**




2025 లో జరిగిన మెగా డీఎస్సీ పై సీబీఐ దర్యాప్తు చేయాలి అని,అలాగే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ డిఎస్సీ అవకతవకలపై బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని కడప జిల్లా యువజన విభాగం కార్యనిర్వహక సభ్యులు చల్లా సునీల్ కుమార్ డిమాండ్ చేశారు.శనివారం ఉదయం పులివెందుల లోని స్థానిక ఆర్ డి ఓ (మినీ సెక్రటేరియట్) వద్ద విద్యార్థులు నిరుద్యోగుల సమస్యలపై వైఎస్ఆర్సీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పిలుపు తో వైఎస్ఆర్సీపీ ఆధ్వర్యం లో చేపట్టిన రిలే నిరాహార దీక్ష లో మోసపోయిన నిరుద్యోగులకు విద్యార్థులకు అండగా కడప జిల్లా యువజన విభాగం కార్యనిర్వహక సభ్యులు చల్లా సునీల్ కుమార్ పాల్గొన్నారు.కడప జిల్లా యువజన విభాగం కార్యనిర్వహక సభ్యులు చల్లా సునీల్ కుమార్ మాట్లాడుతూ డీఎస్సీ పరీక్షా విధానంలో అవకతవకలు, పేపర్ లీకేజీలు జరిగాయని, చాలామంది నిరుద్యోగులు తీవ్రంగా నష్ట పోయారు అని, కేంద్రంలో ఒకలా, రాష్ట్రంలో మరోలా కాకుండా నైతిక బాధ్యత వహించి లోకేష్ వైదొలగాలని డిమాండ్ చేశారు.లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం నారా లోకేష్ ను మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేయాలి అని వారు డిమాండ్ చేశారు.అలాగే ఈ సమగ్ర వ్యవహారంపై సీబీఐ లేదా స్వతంత్ర సంస్థతో విచారణ జరపాలని వారు కోరారు.నీట్ పేపర్ లీకేజీ ను తలదన్నే రీతిలో రాష్ట్రం లో సాగిన డీఎస్సీ–2025 కుంభకోణం పక్క సాక్ష్యాధారాలతో రుజువైన చంద్రబాబు ప్రభుత్వం మసిపూసి మారేడు కాయ చేసిందన్నారు. డీఎస్సీ ప్రశ్నాపత్రాల రూపకల్పన నుంచి నియామకాల వరకు జరిగిన గోల్ మాల్ పై ఆధారాలు కళ్లెదుటే కనిపిస్తున్న బాబు ప్రభుత్వం బాధ్యత వహించలేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో డీఎస్పీ అభ్యర్థులకు జరిగిన నష్టానికి ,యువతకి జరిగిన అన్యాయానికి బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రధాన్ ను స్ఫూర్తిగా తీసుకొని వెంటనే లోకేష్ తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని అన్నారు.అంతే కాకుండా ఎన్నికల సమయం లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని అన్నారు.విద్యార్థులకు వెంటనే ఫీజు రియింబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలని లేకుంటే రాబోయే రోజుల్లో విద్యార్థుల,నిరుద్యోగుల సమస్యలపై ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం అని అన్నారు.

# ఆలయాల పరిరక్షణకు కనకదుర్గ ఆలయం వద్ద నిరసన ర్యాలీ

**కూకట్ పల్లి, ఆగస్టు 8, ( నవజ్యోతి ప్రతినిధి):**

ధర్మ రక్షణ, హిందూ దేవాలయాల పరిరక్షణే ధ్యేయంగా కూకట్‌పల్లి సుమిత్రానగర్‌లోని కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద '100 కోట్ల హిందువుల నిరసన ర్యాలీ' నిర్వహించారు. భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయాల పరిరక్షణకు నినాదాలు చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ... 18 ఏళ్ల క్రితం దేవాదాయ శాఖ ఆధీనంలోకి తీసుకున్న కనకదుర్గ అమ్మవారి ఆలయాన్ని నేటికీ అభివృద్ధి చేయకపోవడం శోచనీయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు నిద్రమత్తు వదిలి ఆలయాభివృద్ధికి తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా హిందూ దేవాలయాల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, జాతీయ హిందూ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు.

## ప్రజల మనసుల్లో చెరగని ముద్ర..

**మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ కు ఘన జన్మదిన వేడుకలు**

**ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న జననేతకు అభిమానుల ఘన శుభాకాంక్షలు**



**మల్కాజిగిరి, ఆగస్టు 08,(నవజ్యోతి ప్రతినిధి):**

మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రజాసేవే పరమావధిగా భావిస్తూ నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటున్న నాయకుడిగా జగదీష్ గౌడ్‌కు ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు ఉందని పలువురు పేర్కొన్నారు.ఎవరికి ఏ కష్టం వచ్చినా, ఏ ఆపద ఎదురైనా ప్రజల పక్షాన నిలబడి అండగా ఉంటూ సేవలందిస్తున్న జగదీష్ గౌడ్ మరిన్ని సంవత్సరాలు ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షిస్తూ అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. పలువురు నాయకులు, అభిమానులు జగదీష్ గౌడ్‌ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నీలం సతీష్, సాయినాథ్, నవీన్ గౌడ్, శ్యామ్, చోటు, చింటూ, వంశీ, ఇంద్ర, సన్నీ, చింటూ తదితరులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కృష్ణవేణి హైస్కూల్ లో ఘనంగా బోనాల వేడుకలు

**సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన విద్యార్థులు**



**సంగారెడ్డి, ఆగస్టు 8 (నవజ్యోతి ప్రతినిధి) :**

సంగారెడ్డి పట్టణంలోని కృష్ణవేణి హైస్కూల్, కృపానిధి'స్ రాయల్ జూనియర్ కళాశాల, శ్రీ తేజ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కృపానిధి పారిదా, తపస్విని పారిదా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరై వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థులు బోనాలు ఎత్తుకుని సంప్రదాయ పద్ధతిలో ప్రదర్శనలు నిర్వహించడంతో పాటు జానపద గీతాలు, పాటలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఉపాధ్యాయులు, చిన్నారులు ఆలపించిన పాటలు కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకొచ్చాయి. ఈ సందర్భంగా బోనాల పండుగ విశిష్టత, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతో పాఠశాల, కళాశాలల్లో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులు పాటలు పాడుతూ, సాంస్కృతిక ప్రదర్శనలు చేస్తూ ఆనందోత్సాహాలతో బోనాల వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాగారం సెరెనిటీ పాఠశాలలో ఘనంగా బోనాల వేడుకలు

**అమ్మవారి వేషధారణలో విద్యార్థుల సందడి – ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**



**నాగారం, ఆగస్టు 08,(నవజ్యోతి ప్రతినిధి):**

ఘట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ పరిధిలోని సెరెనిటీ పాఠశాల ఆవరణలో బోనాల పండుగ వేడుకలను విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అమ్మవారు, పోతురాజుల వేషధారణలో అలరించగా, పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా నోముల వసంత మాట్లాడుతూ, 1813లో హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో ప్లేగు వ్యాధి వ్యాపించి వేలాది మంది ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో ప్రజలు అమ్మవారిని వేడుకుంటూ బోనాల సంప్రదాయాన్ని ప్రారంభించారని వివరించారు. అప్పటి నుంచి తరతరాలుగా బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ వస్తున్నారని తెలిపారు.విద్యార్థులు అమ్మవారి వేషధారణతో పాటు పోతురాజుల వేషాల్లో చేసిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భవిష్యవాణి కార్యక్రమం, అమ్మవారి పాటలకు విద్యార్థులు చేసిన నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. సంప్రదాయ దుస్తుల్లో విద్యార్థుల ప్రదర్శనలు పాఠశాల ఆవరణలో పండుగ శోభను మరింత పెంచాయి.ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు బోనాల పండుగ విశిష్టతను తెలుసుకుని అమ్మవారి ఆశీస్సులు పొందారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు పరిచయం చేస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. వేడుకల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో పాటు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు వారికి ప్రోత్సాహం అందించారు.




# ఓటర్ల జాబితా ఆన్ లైన్ ప్రక్రియ 98% పూర్తి

- **సోమవారం మరో 5 వేల ఓటర్ల ఫారాలు అందే అంచనా వేసిన అధికారులు**

**అల్వాల్/ఆగస్టు 8, (నవజ్యోతి ప్రతినిధి):**

అల్వాల్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమానికి సోమవారం అర్ధరాత్రి తో గడువు ముగియనుండటం తో అల్వాల్ మున్సిపాలిటీ పరిధిలో అధికారులు ప్రక్రియను ముమ్మరం చేశారు.ఇప్పటికే ఓటర్ల జాబితా నవీకరణకు సంబంధించిన ఆన్‌లైన్ ప్రక్రియ 98 శాతం పూర్తయినట్లు అధికారులు తెలిపారు. సోమవారం రాత్రి వరకు మరో సుమారు 5 వేల మంది ఓటర్ల ఫారాలు అందే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.గడువు సమీపిస్తున్న నేపథ్యంలో మిగిలిన ఫారాల స్వీకరణ,వివరాల నమోదు,పరిశీలనపై సిబ్బంది ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.



**2.40 లక్షల ఓటర్ల ఫారాల కోసం ఎదురుచూపులు.**

అల్వాల్ రేంజ్ పరిధిలో దాదాపు 5 లక్షల మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు.అయితే ఇప్పటివరకు సుమారు 2.60 లక్షల మంది ఓటర్లకు సంబంధించిన ఫారాలు మాత్రమే అందినట్లు వెల్లడించారు. ఇంకా సుమారు 2.40 లక్షల మంది ఓటర్ల ఫారాలు అందాల్సి ఉంది.గడువులోగా అవసరమైన ఫారాలు వివరాలు అందకపోతే నిబంధనల ప్రకారం సంబంధిత ఓటర్ల పేర్లపై తదుపరి పరిశీలన జరిగే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.చివరి అవకాశం కావడంతో ఓటర్లు తమ వివరాలు ఓటర్ల జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించుకుని అవసరమైన ప్రక్రియను వెంటనే పూర్తి చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# కిందపడిన బారికేడ్లను సరిచేసిన సాయిపేట శ్రీనివాస్..

**అభినందించిన స్థానికులు**

**మేడ్చల్, ఆగష్టు 08( నవజ్యోతి ప్రతినిధి )**

గుండ్లపోచంపల్లి డివిజన్ పరిధిలో రహదారి భద్రతకు సంబంధించి సాయిపేట శ్రీనివాస్ తక్షణ స్పందన స్థానికుల ప్రశంసలు అందుకున్నాడు. డివిజన్ పరిధిలోని రోడ్డుపై నూతనంగా నిర్మించిన మ్యాన్‌హోల్‌కు రక్షణగా ఏర్పాటు చేసిన బారికేడ్లు కిందపడిపోవడంతో.. అటుగా వెళ్లే వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడింది. ఈ విషయాన్ని గమనించిన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే స్పందించారు. కిందపడిపోయిన బారికేడ్లను స్వయంగా పైకి లేపి, మ్యాన్‌హోల్‌కు ఎలాంటి ప్రమాదం జరగకుండా సరిచేశారు. రాత్రి వేళల్లో ఈ బారికేడ్లు సక్రమంగా లేకపోతే పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటాన్ని ఆయన గుర్తించారు. అధికారులు వచ్చే వరకు వేచి చూడకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించి, తక్షణ చర్యలు చేపట్టడం పట్ల స్థానికులు,



వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పట్ల స్పందించిన ఆయన మానవత్వాన్ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో 299 డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కుంద భానుచందర్, లేబర్ సెల్ అధ్యక్షులు కావాలి భాస్కర్, నాయకులు అనిల్, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్ హిల్స్‌లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన- ఎమ్మెల్యే మర్రి

**అల్వాల్/ఆగస్టు 8, (నవజ్యోతి ప్రతినిధి):**

కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ శనివారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మచ్చబొల్లారం డివిజన్‌లోని అల్వాల్ హిల్స్ రోడ్డు నంబర్ 13,15 లో రూ.29 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంజనీరింగ్ అధికారులతో పాటు స్థానిక కాలనీవాసుల తో కలిసి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం అల్వాల్ హిల్స్ కమ్యూనిటీ హాల్ లో కాలనీవాసులతో సమావేశమై



స్థానికంగా నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కాలనీవాసులు ప్రధానంగా భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు,తాగునీటి పైప్‌లైన్ల సమస్య పరిష్కారం,ఇంకా సీ.సీ రోడ్లు ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాల్లో రోడ్డు పనులు చేపట్టాలని ఎమ్మెల్యేని కోరారు. కాలనీ వాసుల విజ్ఞప్తులపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ,సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడం కాలనీలను అభివృద్ధి చేయడం తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు.ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అల్వాల్ మాజీ కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి,అసిస్టెంట్ ఇంజనీర్ రవళి,వర్క్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్రోజ్, అల్వాల్ హిల్స్ వాసులు భూపాల్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,నర్సింగరావు,దేవేందర్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు డోలి రమేష్,రాము యాదవ్,తోట నరేందర్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,శరణగిరి,సురేష్,అతిక్ పాషా, శిల్ప, వర్ష,హరిత,రేవంత్ రెడ్డి,తిరుమల్, పెంటా రెడ్డి, సత్యనారాయణ, సతీష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు గురుకుల పాఠశాలలో నూతన పేరెంట్స్ కమిటీ ఎన్నిక...

- **విద్యార్థుల భవిష్యత్తు కోసం పేరెంట్స్ కమిటీ సహకరించాలి.**

**ఉమ్మడి రంగారెడ్డి, ఆగస్టు 08, (నవజ్యోతి ప్రతినిధి శివారెడ్డి) :**

చిలుకూరు గురుకుల బాలుర పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ శౌరి రాజు విద్యార్థుల ఉజ్వలా భవిష్యత్తు కోసం పేరెంట్స్ కమిటీ అన్ని విధాలుగా సహకరించాలన్నారు. శనివారం రోజు మొయినాబాద్ మున్సిపాలిటీ చిలుకూరు లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర,పాఠశాల కళాశాల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు ఈ సందర్భంగా తెలంగాణ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ శౌరి రాజు చిలుకూరు గురుకుల పాఠశాల కళాశాల మాజీ చైర్మన్ బేగరి రాజు మాట్లాడుతూ గత 40 సంవత్సరాల క్రితం ఎస్ ఆర్ శంకర్ స్థాపించిన గురుకుల పాఠశాలలో చదువుతున్న బడుగు బలహీన వర్గాల విద్యార్థులు విద్యకు దూరం కాకూడదని ఆలోచనతో ఆ రోజుల్లో ఉన్నటువంటి ప్రభుత్వాలు ఉన్నతమైన టువంటి ఆలోచనతో గురుకుల పాఠశాలలో నెలకొల్పారన్నారు. నేడు గురుకుల పాఠశాలలో ప్రైవేటు కళాశాలతో దీటుగా పోటీ పడుతున్నాయని ఎంతోమంది పేద విద్యార్థులు డాక్టర్లు ఇంజనీర్లుగా



తయారవుతున్నారని అన్నారు. ఇలాంటి గురుకుల పాఠశాలలో బడుగు బలహీన వర్గాల పిల్లలకు ఎంతో దోహద పడుతుందని అన్నారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గం అధ్యక్ష కార్యదర్శులు నక్క మాణిక్యం, వెంకటేశ్వర్లు, దిలీప్, ప్రధాన కార్యదర్శి జి శ్యామలయ్య, సహాయ కార్యదర్శి మల్లేశం, కోశాధికారి శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు బి శ్రీనివాస్, శ్వేత, పాడు, రాజేందర్, వెంకటేష్, విజయ్ భాస్కర్, గజేందర్, సురేష్, రాజు, ఆంజనేయులు, శివ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో లక్ష్మీనగర్ కాలనీ అభివృద్ధి పనులు

- **గుడి షెడ్ నిర్మాణం పూర్తి.. రోడ్ల సమస్యల పరిష్కారానికి కమిటీ కృషి**

**కీసర, ఆగష్టు 08,(నవజ్యోతి ప్రతినిధి) :**

కీసర సర్కిల్ దమ్మాయిగూడ డివిజన్ బండ్లగూడ లక్ష్మీనగర్ కాలనీ అభివృద్ధి కోసం కాలనీ కమిటీ అసోసియేషన్ సభ్యులు సమష్టిగా ముందుకు సాగుతున్నారు. దాదాపు వారం రోజులుగా కమిటీ సభ్యులు సొంత నిధులతో కాలనీలో పలు అభివృద్ధి పనులను చేపడుతున్నారు.కాలనీలోని పోచమ్మ తల్లి గుడి షెడ్ నిర్మాణం, పరిసరాల అభివృద్ధి పనులను కమిటీ ఆధ్వర్యంలో పూర్తి చేశారు. అలాగే కాలనీలో నెలకొన్న రోడ్ల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు."మన కాలనీ – మన బాధ్యత.. మన గుడి – మన అభివృద్ధి" అనే నినాదంతో కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమాల్లో కమిటీ అధ్యక్షుడు అభిలాష్, జనరల్ సెక్రటరీ నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ శివ, వైస్ ప్రెసిడెంట్ సుధాకర్ కాస్తిమ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు నవీన్, హరవింద్, జాయింట్ సెక్రటరీ సురేష్ కొండల్, సెక్రటరీ రెడ్డి నాయక్ శ్రీరాములు, ట్రెజరర్ మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవార్ల బోనాలకు సిద్ధమైన గ్రీన్‌హిల్స్ కాలనీ

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 8: (నవజ్యోతి ప్రతినిధి)**

దుండిగల్ సర్కిల్ పరిధిలోని బహదూర్‌పల్లి గ్రీన్‌హిల్స్ కాలనీలో శ్రీ నల్లపోచమ్మ తల్లి, శ్రీ ఎల్లమ్మ తల్లి అమ్మవార్ల బోనాల ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఆలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు.

ఉత్సవాల్లో భాగంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణలు నిర్వహించనున్నారు. భక్తుల రాకను దృష్టిలో ఉంచుకుని ఆలయ ప్రాంగణంలో అవసరమైన ఏర్పాట్లు చేపట్టడంతో పాటు, ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా కమిటీ సభ్యులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను సమన్వయం చేస్తున్నట్లు



తెలిపారు.

కాలనీ ప్రజలు, పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుని బోనాలు సమర్పించనున్న నేపథ్యంలో ఆలయ పరిసరాల్లో భక్తి వాతావరణం నెలకొననుంది. శ్రీ నల్లపోచమ్మ తల్లి, శ్రీ ఎల్లమ్మ తల్లి అమ్మవార్ల ఆశీస్సులు అందరూ పొందాలని ఆలయ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

# రూ.1.83 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- కుత్బుల్లాపూర్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట:కూన శ్రీశైలం గౌడ్
- గండిమైసమ్మకు అభివృద్ధి కానుక..రోడ్లు, డ్రైనేజీకి భారీ నిధులు



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 8: (నవజ్యోతి ప్రతినిధి)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మౌలిక వసతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. దుండిగల్ సర్కిల్ పరిధిలోని గండిమైసమ్మ రాజరాజేశ్వర కాలనీ, శ్రీనివాస్ నగర్ కాలనీల్లో మొత్తం రూ.1.83 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. రాజరాజేశ్వర కాలనీలో రూ.90 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం, రూ.63 లక్షలతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టనున్నారు. అలాగే శ్రీనివాస్ నగర్ కాలనీలో రూ.30 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఈ పనులకు శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అవసరమైన నిధులను మంజూరు చేస్తోందన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కోసం నిధులు కోరిన వెంటనే ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తోందని పేర్కొన్నారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కావడంలో కృషి చేసిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేదలు, మహిళల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని శ్రీశైలం గౌడ్ అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్నబియ్యం పంపిణీ, ఉచిత విద్యుత్ తదితర పథకాల ద్వారా ప్రజలకు ప్రయోజనం కలుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాము గౌడ్, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ ముత్యం రెడ్డి, యాదవ రెడ్డి, దుండిగల్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లేష్ యాదవ్, సదానందం, తిరుపతి రెడ్డి, స్థానిక కాలనీ అధ్యక్షులు రాజిరెడ్డి, మోహన్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వీరత్వానికి ప్రతీక పండుగ సాయన్న ముదిరాజ్

## అంకుషాపూర్‌లో ముదిరాజ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు

**అంకుషాపూర్, ఆగస్టు 8 (నవజ్యోతి ప్రతినిధి):**



మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏదులాబాద్ డివిజన్ అంకుషాపూర్ గ్రామంలోని గాంధీ బొమ్మ చౌరస్తా వద్ద తెలంగాణ వీరుడు, ప్రజల కోసం పోరాడిన పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను ముదిరాజ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పండుగ సాయన్న ముదిరాజ్ చిత్రపటానికి సంఘం సభ్యులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన పోరాటాలు, ధైర్యసాహసాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ యువజన సంఘం సభ్యులు మాట్లాడుతూ.. పండుగ సాయన్న ముదిరాజ్ తెలంగాణ ప్రాంతంలో పేదలు, బడుగు బలహీన వర్గాల కోసం నిలబడి, అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడిన ధైర్యవంతుడైన వీరుడిగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆయన ధైర్యం, సాహసం, పేదల పట్ల చూపిన ఆదరణ నేటి యువతకు స్ఫూర్తిదాయకమన్నారు.సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం పోరాడిన పండుగ సాయన్న ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఆయన జయంతి వేడుకలను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తూ, భావితరాలకు ఆయన చరిత్రను తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ యువజన సంఘం సభ్యులు మెదబోయిన బిక్షపతి ముదిరాజ్, మెదబోయిన రమేష్, చిలుక గణేష్ ముదిరాజ్, మెదబోయిన గణేష్ ముదిరాజ్, పెంట శ్రీనివాస్ ముదిరాజ్, గేటు వెంకటేష్ ముదిరాజ్, మెదబోయిన బాలకృష్ణ, మెదబోయిన ఉదయ్ ముదిరాజ్ తదితరులు పాల్గొని పండుగ సాయన్నకు ఘన నివాళులర్పించారు.

# సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

## టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్

**కూకట్‌పల్లి, ఆగస్టు 8, ( నవజ్యోతి ప్రతినిధి):**

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమంతో పాటు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్-ఛార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్ స్పష్టం చేశారు. మన ఆచార వ్యవహారాలను కాపాడుకోవాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. గాయత్రినగర్ డివిజన్, వివేకానందనగర్ కాలనీలో వేముల స్రవంతి, సత్యం దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవార్ల 'సారే' పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని 11 దేవాలయాల్లో వెలసిన అమ్మవార్లకు వేముల సత్యం దంపతులు గాజులు, చీరలు, వేటపోతులు, పూజా సామగ్రిని సారేగా సమర్పించారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ... బోనాల పండుగ తెలంగాణ సంస్కృతిలో అంతర్భాగమని పేర్కొన్నారు. ఆషాఢ మాసంలో ప్రతి ఇంటి నుంచి బోనం ఎత్తి అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం తరతరాలుగా వస్తున్న గొప్ప సంప్రదాయమని తెలిపారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, తెలంగాణ మరింత అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని అమ్మవారిని ప్రార్థించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో గాయత్రినగర్ డివిజన్ అధ్యక్షుడు మస్తాన్ రెడ్డి, నాయకులు కనకయ్య, రాము, రమణ, వాసు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ నగర్‌లో ఘనంగా ఫలహారం బండి ఊరేగింపు



- ఆల్విన్ కాలనీలో వైభవంగా బోనాల ఉత్సవాలు
- హాజరైన మాజీ కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్, ఎస్ఐ శ్రీనివాస్

**కూకట్‌పల్లి, ఆగస్టు 8, ( నవజ్యోతి ప్రతినిధి):**

ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ కాలనీలో బోనాల పండుగ శుభసందర్భంగా శుక్రవారం రాత్రి ఫలహారం బండి ఊరేగింపు ఉత్సవం వైభవంగా సాగింది. స్థానిక భక్తులు, కాలనీవాసులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జగద్గిరిగుట్ట ఎస్ఐ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఫలహారం బండి ఊరేగింపును ప్రారంభించి భక్తులతో కలిసి పాల్గొన్నారు. బోనాల పండుగ మన సాంప్రదాయానికి ప్రతీక అని, గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించేలా ఈ ఉత్సవాలు సాగుతున్నాయని నాయకులు పేర్కొన్నారు.కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అమ్మవారి దేవాలయ కమిటీ సభ్యులు, కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్సవాల వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు.

# ఆక్సీకేర్‌లో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి..

- వైద్యుల నిర్లక్ష్యంపై కుటుంబ సభ్యుల ఆరోపణలు
- చికిత్సలో లోపాలున్నాయా..? సమగ్ర విచారణ జరపాలని డిమాండ్

**కుషాయిగూడ, ఆగస్టు 08,(నవజ్యోతి ప్రతినిధి):**




కుషాయిగూడలోని ఆక్సీకేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బొల్ల రవి (40) మృతి చెందడం కలకలం రేపింది. వైద్యుల నిర్లక్ష్యం, చికిత్సలో జరిగిన లోపాలే తన మృతికి కారణమని మృతుడి కుటుంబ సభ్యులు ఆరోపిస్తూ ఆసుపత్రి వద్ద నిరసన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, అనారోగ్యంతో బొల్ల రవిని ఆక్సీకేర్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు. చికిత్స సమయంలో ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించినప్పటికీ, తమకు పూర్తి సమాచారం ఇవ్వలేదని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. పరిస్థితి మరింత విషమించడంతో మరో ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ చివరకు మృతి చెందినట్లు తెలిపారు.

**చికిత్సలో లోపాలు జరిగాయా..?**

రోగి పరిస్థితి విషమిస్తున్న విషయాన్ని ముందుగానే గుర్తించినట్లయితే, కుటుంబ సభ్యులకు పూర్తి సమాచారం ఎందుకు ఇవ్వలేదని వారు ప్రశ్నిస్తున్నారు. మొదటి ఆసుపత్రిలో చికిత్స సమయంలో ఏమైనా లోపాలు చోటుచేసుకున్నాయా? అందుకే మరో ఆసుపత్రికి తరలించారా? అనే అనుమానాలను కుటుంబ సభ్యులు వ్యక్తం చేస్తున్నారు.అయితే వైద్య నిర్లక్ష్యం జరిగిందా లేదా అన్నది సంబంధిత వైద్యాధికారుల సమగ్ర విచారణలో తేలాల్సి ఉంది.

**ఆసుపత్రి వద్ద కుటుంబ సభ్యుల నిరసన**

మృతుడి కుటుంబ సభ్యులు ఆసుపత్రి వద్ద నిరసన చేపట్టి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రోగికి అందించిన చికిత్సకు సంబంధించిన పూర్తి వివరాలు, కేస్‌షీట్, వైద్య పరీక్షల నివేదికలు, మందుల వివరాలు, వైద్యుల నోట్స్, మరో ఆసుపత్రికి తరలించిన వివరాలను పరిశీలించాలని కోరారు.

**నిష్పక్షపాత విచారణకు డిమాండ్**

ఈ ఘటనపై జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు వెంటనే స్పందించి నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. వైద్య చికిత్సలో నిబంధనలకు విరుద్ధంగా ఏమైనా జరిగిందా, రోగి పరిస్థితి విషమించడానికి అసలు కారణాలేమిటి, చికిత్సలో నిర్లక్ష్యం లేదా లోపం ఏమైనా ఉందా అనే అంశాలను సమగ్రంగా పరిశీలించాలని డిమాండ్ చేశారు. విచారణలో తప్పిదం నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, తమ కుటుంబానికి న్యాయం చేయాలని మృతుడి కుటుంబ సభ్యులు కోరుతున్నారు.వైద్య నిర్లక్ష్యంపై వస్తున్న ఆరోపణలు నిజమా? లేక అనివార్య వైద్య పరిస్థితుల కారణంగానే మృతి సంభవించిందా? అనే వాస్తవాలు అధికారుల సమగ్ర విచారణతోనే వెలుగులోకి రావాల్సి ఉంది.ఇదికి మరింత షాకింగ్‌గా కానీ చట్టపరంగా జాగ్రత్తగా ఉండే 5 ప్రధాన హెడ్డింగ్స్ కూడా సిద్ధం చేయవచ్చు.

# ఎన్నికలప్పుడే రాజకీయం.. అభివృద్ధిలో కలిసి నడుద్దాం

## ఎమ్మెల్యే కృష్ణారావుకు బండి రమేష్ పిలుపు



**కూకట్ పల్లి, ఆగస్టు 8, (నవజ్యోతి ప్రతినిధి):**

రాజకీయాలను పక్కనబెట్టి నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పార్టీలకు అతీతంగా కలిసి పనిచేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జ్ బండి రమేష్ పిలుపునిచ్చారు. ఎన్నికల సమయంలో రాజకీయంగా పోటీ పడదామని, ప్రస్తుతం నియోజకవర్గ సమగ్ర పురోగతి కోసం శ్రమించాల్సిన అవసరం ఉందని స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును కోరినట్లు వెల్లడించారు.వసంత్‌నగర్ డివిజన్ ఎస్ఎమ్ఆర్, విశ్వంభర కాలనీల్లో నాయకుడు మాకినేని యాక నారాయణ వినోద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాదయాత్రకు బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కాలనీవాసులతో నేరుగా మాట్లాడుతూ రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జేఎన్‌టీయూ వద్ద స్కైవాక్ నిర్మాణం, గోపాల్‌నగర్-మంజీరా రోడ్డు విస్తరణ పనులతో పాటు నియోజకవర్గంలోని మైసమ్మ, కాముని, సున్నం, ఐడీఎల్ చెరువులను హైడ్రా సహకారంతో ఆక్రమణల నుంచి విముక్తి కల్పించి సుందరీకరిస్తామని స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ కమిషనర్ సృజనతో సమస్యలపై చర్చించగా, ప్రాధాన్యత క్రమంలో నిధులు కేటాయించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్దల అనుభవ పాఠాలు ఉన్నత శిఖరాలకు మార్గం

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, ఆగస్టు 8, (నవజ్యోతి ప్రతినిధి):**



పెద్దలు అందించే అనుభవపూర్వక సూచనలు సమాజ పురోగతికి దిశానిర్దేశం చేస్తాయని, వారి సందేశాన్ని స్వీకరించి ఆచరిస్తే ప్రతి ఒక్కరూ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. కేపీహెచ్‌బీ 3వ ఫేజ్‌లోని సీనియర్ సిటిజన్స్ భవనంలో శనివారం నిర్వహించిన సీనియర్ సిటిజన్స్ యోగా డే వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యోగా గురువులతో పాటు అంతర్జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన వయోధికులను ఆయన ఘనంగా సన్మానించారు. అనంతరం మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ... వయోభారంలోనూ క్రమం తప్పకుండా యోగా, ధ్యానం చేస్తూ తమ పనులు తామే చేసుకుంటున్న సీనియర్ సిటిజన్ల జీవనశైలి సమాజానికి ప్రేరణగా నిలుస్తుందన్నారు. ఆరోగ్యంపై వారు చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధ, జీవితంలో పాటిస్తున్న క్రమశిక్షణ వంటి ఎన్నో మంచి అంశాలను వారి నుంచి చూసి నేర్చుకోవాలని పిలుపునిచ్చారు. పెద్దలు ఏ విషయాన్నైనా సుదీర్ఘ అనుభవంతో చెబుతారని, వారి మాటలకు ప్రాధాన్యమిచ్చి ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు: బాలానగర్ ఏసీపీ



**కూకట్‌పల్లి, ఆగస్టు 8, ( నవజ్యోతి ప్రతినిధి):**

బోనాల ఉత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని, పోలీస్ మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని బాలానగర్ ఏసీపీ స్పష్టం చేశారు. రాబోయే బోనాల పండుగను పురస్కరించుకుని ఉత్సవ నిర్వాహకులతో ఏసీపీ ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. భక్తుల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈ సందర్భంగా నిర్వాహకులకు దిశా నిర్దేశం చేశారు. పండుగ సమయాల్లో ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. పోలీస్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఉత్సవాలు ముగిసే వరకు పోలీసు శాఖకు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో బాలానగర్ ఎస్‌హెచ్ఓ, ఇతర పోలీస్ సిబ్బంది, బోనాల ఉత్సవ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# బోనాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

## పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**కూకట్ పల్లి, ఆగస్టు 8, ( నవజ్యోతి ప్రతినిధి):**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాల పండుగను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించుకోవాలని పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పీఏసీ) చైర్మన్ ఆరెకపూడి గాంధీ పిలుపునిచ్చారు. ఆషాఢ బోనాల సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, మహిళలకు ఆయన పండుగ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ ఆత్మగౌరవానికి నిదర్శనమైన బోనాల మహోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం రూ.20 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. ఇందులో భాగంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 92 దేవాలయాలకు గాను రూ.30,71,000 ఆర్థిక సహాయం విడుదలైనట్లు పేర్కొన్నారు.ఆలయాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య సదుపాయాలు సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.

## ఆల్విన్ కాలనీలో వైభవంగా రేణుకా ఎల్లమ్మ బోనాలు



**కూకట్ పల్లి, ఆగస్టు 8, ( నవజ్యోతి ప్రతినిధి):**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్-2 శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాలు, పలహారం బండి ఊరేగింపు వేడుకలు భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్-ఛార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయనతో పాటు డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్వారి శశిధర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు, రాష్ట్ర ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, నాయకులు రామకృష్ణ గౌడ్, నవీన్ రెడ్డి, అనిల్ యాదవ్, దర్గుపల్లి ప్రభాకర్, రెహమాన్, శివ, శ్రీనివాస్ గౌడ్, సంగమేష్, అగ్ర వాసు, గణేష్, గోపాల్, మహిళా నాయకురాళ్లు శ్రీదేవి, లహరి, 'టీమ్ పట్వారి' సభ్యులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డు నాదే.. షోరూమ్ నాదే..

### వై జంక్షన్ వద్ద సుశీల్ టీవీఎస్ హంగామా

**కూకట్ పల్లి, ఆగస్టు 8, ( నవజ్యోతి ప్రతినిధి):**



కూకట్‌పల్లి వై జంక్షన్ పిల్లర్ నంబర్ A-846 వద్ద సుశీల్ టీవీఎస్ షోరూమ్ నిర్వాహకులు ప్రధాన రహదారిని అడ్డగోలుగా ఆక్రమించేసి సాగిస్తున్న దందాతో వాహనదారులు, పాదచారులు నరకయాతన అనుభవిస్తున్నారు. 'నో పార్కింగ్' బోర్డును సైతం లెక్కచేయకుండా దర్జాగా రోడ్డంతా తమ ద్విచక్ర వాహనాలతో నింపేస్తూ బహిరంగంగా నిబంధనలను బొందపెడుతున్నారు.షోరూమ్ వ్యాపారం కోసం ప్రజా రహదారిని బలిపెడుతుండటంతో కూకట్‌పల్లి ప్రధాన రహదారిపై కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించిపోతోంది. కనీసం నడిచి వెళ్లేందుకు కూడా దారి లేక పాదచారులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి దాపురించింది. ఇంత జరుగుతున్నా కూతవేటు దూరంలోనే ఉన్న ట్రాఫిక్ పోలీసులు కళ్ళుండి చూడలేకపోతున్నారా లేక మామూళ్ల మత్తులో జోగుతున్నారా అని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలను తుంగలో తొక్కుతూ రోడ్డును ఆక్రమించిన సుశీల్ టీవీఎస్ షోరూమ్ పై అధికారులు తక్షణమే బుల్డోజర్ చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని వాహనదారులు హెచ్చరిస్తున్నారు.

## విద్యార్థుల హక్కులు భవిష్యత్తు కోసం 'శిక్షా రేవల్యూషన్'

### విద్యార్థుల గొంతుకను వినడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం – ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, ఆగష్టు 08 (నవజ్యోతి ప్రతినిధి)**

విద్యార్థుల హక్కులు, వారి భవిష్యత్తు కోసం విద్యా రంగంలో సమూల మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'శిక్షా రేవల్యూషన్' కార్యక్రమాన్ని పురస్కరించుకుని, పట్టణంలోని ఎన్ఎస్‌పీ క్యాంప్ గ్రౌండ్‌లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో 'ఛాత్రోన్ కీ గూంజ్ – విద్యార్థుల సదస్సు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ ప్రసంగాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా విద్యార్థులు, యువత, నిరుద్యోగులతో కలిసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థుల గొంతుకను వినడం, వారి సమస్యలను పరిష్కరించడం, నాణ్యమైన విద్యను అందించడంతో పాటు మెరుగైన భవిష్యత్తు అవకాశాలు కల్పించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల ఆకాంక్షలు, అభిప్రాయాలు, సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ విద్యా రంగంలో అవసరమైన సంస్కరణలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. 'ఛాత్రోన్ కీ గూంజ్ – విద్యార్థుల సదస్సు' ద్వారా విద్యార్థులు, యువత తమ భవిష్యత్తు, విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు తదితర అంశాలపై తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసే అవకాశం కలిగిందని పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో యువత, విద్యార్థుల పాత్ర అత్యంత కీలకమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. యువతకు నాణ్యమైన విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలు అందించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు అన్ని విధాలుగా అండగా నిలవడమే తమ ప్రభుత్వ, పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వందలాది మంది విద్యార్థులు, యువత, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదివాసీ వారసత్వమే దేశానికి గర్వకారణం..

- **ఈసీఐఎల్‌లో ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం**
- **ఈసీఐఎల్ ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం**

**కుషాయిగూడ, ఆగస్టు08,(నవజ్యోతి ప్రతినిధి):**



ఆదివాసీ, గిరిజన సమాజాల గొప్ప చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వాన్ని స్మరించుకుంటూ ఈసీఐఎల్ ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్)లో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఈసీఐఎల్ ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దాసరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్ రాథోడ్‌తో పాటు సంఘం కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. సంఘం సభ్యులు, ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈసీఐఎల్ డైరెక్టర్ (ఫైనాన్స్), డైరెక్టర్ (పర్సనల్) అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రొటీక్ కుమార్ చక్రవర్తి, క్యూసీ విభాగం అధిపతి, ఎస్సీ/ఎస్టీ, దివ్యాంగుల సంక్షేమ విభాగం అనుసంధాన అధికారి హేమేంద్రనాథ్, మానవ వనరుల విభాగం అధిపతి మ ృత్యుంజ యుడు ప్రసంగించారు.ఆదివాసీ, గిరిజన సమాజాలు దేశానికి అందించిన సేవలు, వారి పోరాటాలు, సాంస్కృతిక వారసత్వం, సంప్రదాయాల గురించి వారు వివరించారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వాన్ని పరిరక్షించి భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ముఖ్యంగా యువతలో ఆదివాసీ సమాజాల చరిత్ర, వారి త్యాగాలు, సామాజిక, సాంస్కృతిక రంగాలతో పాటు స్వాతంత్ర్య ఉద్యమంలో వారు పోషించిన కీలక పాత్రపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా బిర్సా ముండా, సేవాలాల్ మహారాజ్, కొమరం భీమ్, ఏకలవ్య, తాంత్యా భీల్ వంటి ప్రముఖ ఆదివాసీ నాయకులు, యోధులు, స్ఫూర్తిదాయక వ్యక్తుల జీవితాలను, వారి పోరాటాలను స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమానికి ఈసీఐఎల్ ఎస్సీ, ఎస్టీ సంయుక్త కార్యాచరణ కమిటీ కార్యవర్గ సభ్యులు, ఓబీసీ సంఘం ప్రతినిధులు, ఈసీఎంఎస్, ఎస్అండ్‌డబ్ల్యూయూ ప్రతినిధులు హాజరై సంఘీభావం తెలిపారు. వారి భాగస్వామ్యం కార్యక్రమానికి మరింత ఐక్యతను చేకూర్చింది.ఆదివాసీ సమాజాల గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని గౌరవించడం, పరిరక్షించడం, ప్రోత్సహించడం, వారి విలువలు మరియు వారసత్వాన్ని భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు."మన వారసత్వం.. మన గర్వం.. మన భవిష్యత్తు" అనే సందేశంతో పాటు, "ఆదివాసీ సంస్కృతిని గౌరవిద్దాం.. పరిరక్షిద్దాం.. ప్రోత్సహిద్దాం.. సుస్థిరమైన భవిష్యత్తు కోసం కలిసి కృషి చేద్దాం" అనే సంకల్పంతో కార్యక్రమం ముగిసింది.

## రామాయంపేటలో ఘనంగా పండగ సాయన్న 108వ జయంతి వేడుకలు

- **పండగ సాయన్న ఆశయ సాధనకు కృషి చేయాలి.**
- **సామాజిక న్యాయానికి పండగ సాయన్న స్ఫూర్తి**

**రామాయంపేట,ఆగస్టు 8 (నవజ్యోతి నవజ్యోతి ప్రతినిధి రాజాగౌడ్ ):**






రామాయంపేట మండల కేంద్రంలో బీసీ, ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో పండగ సాయన్న 108వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. బీసీ సంఘం గౌరవ అధ్యక్షుడు మెట్టు గంగారం అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీసీ, ముదిరాజ్ సంఘాల నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ గజవాడ నాగరాజుతో పాటు నాయకులు చింతల స్వప్న స్వామి, దాకి స్వామి, కంభంపాటి విప్లవ్ కుమార్, దామోదర్ చారి, రాము, శ్రీశైలం తదితరులు పండగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పండగ సాయన్న చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు.సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. పండగ సాయన్న ఆశయాలను నేటి తరానికి తెలియజేస్తూ, ఆయన చూపిన బాటలో సామాజిక ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో బీసీ, ముదిరాజ్ సంఘాల ప్రతినిధులు, నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేశారు.

# వైభవంగా దుర్గామాత అమ్మవారి కల్యాణం

- **అమ్మవారి ఆశీస్సులతో పాడిపంటలు సమృద్ధిగా ఉండాలి : సర్పంచ్**
- **భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. అన్నదాన కార్యక్రమం.**

**రామాయంపేట,ఆగస్టు 8 (నవజ్యోతి ప్రతినిధి రాజాగౌడ్ ):**



మెదక్ జిల్లా రామాయంపేట మండలం వెంకటాపూర్ (ఆర్) గ్రామంలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని శనివారం దుర్గామాత అమ్మవారి కల్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఉమా సంజీవరెడ్డి ఆధ్వర్యంలో అర్చకులు చౌడి రవితేజ బృందం ప్రత్యేక పూజలు, కల్యాణోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు.కల్యాణ మహోత్సవానికి వెంకటాపూర్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక హోమం నిర్వహించి సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఉమా సంజీవరెడ్డి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమం, గ్రామస్తుల ఆయురారోగ్యాల కోసం ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దుర్గామాత అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బందారు మహేందర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు.

# రేవంత్ రెడ్డి రాకతోనే రాష్ట్రానికి అరిష్టం పట్టుకుంది

- **రేవంత్ పాలనలో రాష్ట్రంలో అనావృష్టి పరిస్థితులు**
- **గోదావరిలో నీళ్లున్నా రైతులకు కరెంటు లేదు..**
- **గంగానదిలో పుణ్యస్నానం చేసి రైతులకు, ప్రజలకు క్షమాపణ చెప్పాలి**
- **మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్**

**నాగార్జునసాగర్, ఆగష్టు 08 (నవజ్యోతి ప్రతినిధి)**




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్రంలో అనావృష్టి పరిస్థితులు నెలకొన్నాయని, గత శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి, దేవుళ్లపై ఒట్లు వేసి ప్రజలను మోసం చేసినందుకే రాష్ట్రానికి ఈ పరిస్థితి వచ్చిందని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే కాశీ వెళ్లి గంగానదిలో పుణ్యస్నానం చేసి రాష్ట్ర ప్రజలకు, రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేయడం వల్లే, రాష్ట్రంలో తీవ్ర ప్రతికూల పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందించామని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు 12 గంటల విద్యుత్ కూడా సక్రమంగా అందడం లేదని అన్నారు. విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో గోదావరి జలాలు పుష్కలంగా ఉన్నప్పటికీ కాళేశ్వరం పంపులను ఆన్ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. రాజకీయ కక్ష సాధింపుతో కాళేశ్వరం ప్రాజెక్టు పంపులను వినియోగించకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం పంపులను ఆన్ చేసి గోదావరి జలాలను ఎత్తిపోస్తే తెలంగాణలో సగభాగం సస్యశ్యామలం అవుతుంది. గోదావరిలో నీళ్లు అందుబాటులో ఉన్నప్పటికీ, రైతులకు సాగునీరు అందించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం దురదృష్టకరం అని నోముల అన్నారు. మిగులు జలాల పేరుతో రేవంత్ రెడ్డి గోదావరి జలాలను ఆంధ్రప్రదేశ్‌కు అప్పనంగా తరలించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రైతుల ప్రయోజనాలను కాపాడాల్సిన ప్రభుత్వం, రాష్ట్రానికి అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించకుండా ఇతర రాష్ట్రాలకు ప్రయోజనం కలిగించే విధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. గోదావరిలో సమృద్ధిగా నీరు ఉన్నప్పటికీ, మరోవైపు రైతులకు అవసరమైన సమయంలో విద్యుత్, సాగునీరు అందకపోవడంతో రాష్ట్రంలో రైతులు దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే కాళేశ్వరం పంపులను నడిపించి గోదావరి జలాలను ఎత్తిపోసి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించడంతో పాటు వ్యవసాయానికి నిరంతర ఉచిత విద్యుత్ సరఫరా చేయాలని, కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో వినియోగించి తెలంగాణలోని సాగు భూములకు నీరందించాలని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

Printed, Published, Owned by MANNE LAXMAN Printed at Saketh Publications, 312, Trinetra Complex, Sangareddy, Telangana 502001 Published from SY. No. 212, Trinetra Complex, Veerabadra Nagar, Sangareddy, Telangana 502001 P.H: 9908123780, Email:navajyothinews@gmail.com, RNI no. TGTEL/25/A2372, EDITOR: MANNE LAXMAN